# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 28 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 55/ పేజీలు : 8 / వెల : రూ.5/-




త్వరలో.. భారత్‌లో పర్యటించనున్న పుతిన్

## మహిళ బ్రెయిన్‌డెడ్‌తో
# అవయవదానం..

మంత్రి లోకేశ్ తక్షణ స్పందన..మంత్రి నారా లోకేశ్ సొంత ఖర్చులతో అవసరమైన ఏర్పాట్లు

మంత్రి నారా లోకేశ్‌కు మహిళ కుటుంబసభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు

**అమరావతి:** గుంటూరులో బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవదానానికి ఓ కుటుంబం ముందుకు వచ్చింది. తక్షణమే స్పందించిన మంత్రి నారా లోకేశ్ సొంత ఖర్చులతో అవసరమైన




2

## శ్రీశైలంలో వైభవంగా..
# ఉగాది మహోత్సవాలు

భక్తులకు దేవస్థానం కీలక సూచనలు..!

ఉగాది బ్రహ్మోత్సవాలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నరు. ఎక్కువ మంది కాలి నడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీశైలం దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే... తెలుగు రాష్ట్రాల..
# అసెంబ్లీ సీట్లు పెంచలేదు..!!

డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు

- ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి
- రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి
- ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి
- జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి
- ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదు
- ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతోంది
- 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్లు నిలిపేశారు
- ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు
- జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోం
- జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు
- దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది
- డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుంది..
- ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి
- 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి
- కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి : సీఎం రేవంత్

2లో



**హైదరాబాద్:** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదు. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన

## ఎర్ర సముద్రంలో...
## మునిగిపోయిన 2300 టన్నుల
# జలాంతర్గామి

ఆరుగురు దుర్మరణం!

ఈజిప్టులో ఘోర ప్రమాదం సంభవించింది

- ఎర్ర సముద్రంలో మునిగిపోయిన పర్యాటక జలాంతర్గామి
- ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని, 14 మంది గాయపడ్డారు
- ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో దాదాపు
- 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం
- ఇప్పటివరకు రెస్క్యూ టీమ్ 29 మందిని సురక్షితంగా తరలించింది
- గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలింపు
- ఈ ప్రమాదం వెనుక గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు
- హుర్ఘడ ఈజిప్టులోని ఒక ప్రధాన పర్యాటక కేంద్రం
- ఇది అందమైన తీరప్రాంతాలు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందింది

2

ఈజిప్టులో భారీ ప్రమాదం సంభవించింది. హుర్ఘడ నగరానికి సమీపంలోని ఎర్ర సముద్రంలో పర్యాటక జలాంతర్గామి మునిగిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు మరణించినట్లు తెలుస్తోంది. 14 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో దాదాపు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.



## ఏపీ-గేట్స్ ఫౌండేషన్ మధ్య
# ఒప్పందం..!

అమలుకు టాస్క్ ఫోర్స్

దీని అమలుపై మొత్తం 26 మంది అధికారులతో తాజాగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

ఎంవోయూ కుదుర్చుకున్న అంశాల అమలును పర్యవేక్షించాల్సిందిగా టాస్క్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం

**అమరావతి:** ఏపీ-బిల్‌గేట్స్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. సుపరిపాలన, సాగులో ఏఐ సాంకేతికత, వైద్యారోగ్యం, జీవన ప్రమాణాల పెంపుపై ఏపీ ప్రభుత్వం గేట్స్ ఫౌండేషన్‌తో ఇటీవల ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. దీని అమలుపై మొత్తం 26 మంది అధికారులతో తాజాగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసింది. మానవ వనరుల అభివృద్ధి, సాధారణ పరిపాలన శాఖతోపాటు, గ్రామవార్డు సచివాలయశాఖ కార్యదర్శులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఎంవోయూ కుదుర్చుకున్న అంశాల అమలును పర్యవేక్షించాల్సిందిగా టాస్క్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

## సకాలంలో ప్రాజెక్టును..
# పూర్తిచేసుకుందాం..!!

జగన్ ప్రతిపక్షంలో ఉన్న పుడు పోలవరం నిర్వాసితులకు రూ. 10 లక్షల పరిహారం ఇస్తానన్నారని.. అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు సం దర్శనలో భాగంగా నిర్వాసితులతో ఆ యన ముఖాముఖి నిర్వహించారు.

'పోలవరం' ఎప్పుడో పూర్తి కావాల్సింది.. జగన్ పక్కన పెట్టారు

జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్నారు

- అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శలు..
- పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో ఆయన ముఖాముఖి
- అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు
- వరదలు వచ్చినప్పుడు అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు
- రైతులు త్యాగం చేసి పోలవరం కోసం భూములు ఇచ్చారు
- వారిలో కొందరికి మొదట్లో చాలా తక్కువ పరిహారం ఇచ్చారు
- నిన్నమొన్నటి వరకూ నిర్వాసితులను పట్టించుకున్న నాథుడు లేడు
- వీలైనంత త్వరగా పరిహారం ఇచ్చే ప్రయత్నం చేస్తాం
- కేంద్రాన్ని ఒప్పించి 7 మండలాలను ఏపీలో విలీనం చేశాం
- రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత మా ప్రభుత్వానిది
- పోలవరంలో నీళ్లు వదిలే ముందే.. 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తిచేస్తాం
- దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటాం
- నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగింది
- 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తిచేస్తాం.. : ఏపీ సీఎం చంద్రబాబు

2లో



**పోలవరం :** జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు పోలవరం నిర్వాసితులకు రూ. 10 లక్షల పరిహారం ఇస్తానన్నారని.. అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా నిర్వాసితులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతకుముందు ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు ప్రాంతాన్ని చంద్రబాబు పరిశీలించారు. "వరదలు వచ్చినప్పుడు అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు.

## రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే...

# తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు

**(మొదటిపేజి తరువాయి)** జరుగుతోంది. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్లు నిలిపేశారు. డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుంది. దీనికి వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలి. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి



పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉంది. ఇప్పటి వరకు శాసనసభ నియోజకవర్గాలను పెంచలేదు. 2011 జనాభా లెక్కల ప్రకారమే సిక్కిం, జమ్మూ కశ్మీర్ నియోజకవర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

# సకాలంలో ప్రాజెక్టును.. పూర్తిచేసుకుందాం..!!

**(మొదటిపేజి తరువాయి)** రైతులు త్యాగం చేసి పోలవరం కోసం భూములు ఇచ్చారు. వారిలో కొందరికి మొదట్లో చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. నిన్నమొన్నటి వరకూ నిర్వాసితులను పట్టించుకున్న నాథుడు లేడు. వీలైనంత త్వరగా పరిహారం ఇచ్చే ప్రయత్నం చేస్తాం. కేంద్రాన్ని ఒప్పించి 7 మండలాలను ఏపీలో విలీనం చేశాం. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును జగన్ పక్కన పెట్టారు. ఈ ప్రాజెక్టు సొమ్మును ఇతర పథకాలకు మళ్లించారు. రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాలో వేసిన ఘనత మా ప్రభుత్వానిది. పోలవరంలో నీళ్లు వదిలే ముందే.. 2027 నవంబర్ నాటికి పునరావాసం పూర్తిచేస్తాం. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటాం. నిర్మాణంలో ఆలస్యం వల్ల హైడల్ ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగింది. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తిచేస్తాం. మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది.. సకాలంలో ప్రాజెక్టును పూర్తిచేసుకుందాం" అని చంద్రబాబు అన్నారు.

## మహిళ బ్రెయిన్‌డెడ్‌తో అవయవదానం..

**(మొదటిపేజి తరువాయి)** ఏర్పాట్లు చేశారు. వివరాల్లోకి వెళితే.. గుంటూరులోని రమేష్ హాస్పిటల్స్‌లో తీవ్ర అనారోగ్యంతో చేరిన చెరుకూరి సుష్మ అనే మహిళ బ్రెయిన్‌డెడ్ అయింది. ఆమె కుటుంబసభ్యులు అవయవదానానికి ముందుకొచ్చారు. వెంటనే ఆస్పత్రి వైద్యులు అవయవాలు తరలించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. తక్షణమే స్పందించిన లోకేశ్.. బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ గుండెను తరలించేందుకు సొంత ఖర్చుతో ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. తిరుపతిలోని ఆస్పత్రికి గుండె చేరే వరకు గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేసేలా సంబంధిత యంత్రాంగంతో మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్‌కు మహిళ కుటుంబసభ్యులు, రమేశ్ హాస్పిటల్స్ వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు

అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో పార్లమెంట్ ఆవరణలో సోమవారం నుంచి అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. అరకు కాఫీ స్టాల్‌ను ఎంపీలు ఈటల, కొండా, పురంధేశ్వరి తదితరులు సందర్శించారు. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు.


## శ్రీశైలంలో వైభవంగా ఉగాది

# మహోత్సవాలు..

### భక్తులకు దేవస్థానం కీలక సూచనలు..!

ఉగాది బ్రహ్మోత్సవాలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నరు. ఎక్కువ మంది కాలి నడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీశైలం దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి మొదలైన ఉగాది మహోత్సవాలలో సాయంత్రం 5 :30 గంటలకు అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు..ఈ క్రమంలో భక్తులకు కీలక సూచనలు చేసింది దేవస్తానం.

నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి నేటి నుండి 31 వ తేదీ వరకు 5 రోజులపాటు జరిగే ఉగాది మహోత్సవాలకు శాస్త్రోక్తంగా



శ్రీస్వామివారి యాగశాల ప్రవేశం చేసి ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు ఘనంగా ప్రారంభించారు ముందుగా అర్చకులు,వేదపండితులు యాగశాలలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ, శివసంకల్పం, చండీశ్వరపూజ, కంకణాధారణ,అఖండ దీపారాధన,వాస్తు పూజ,వాస్తు హోమం వివిధ విశేష పూజలు నిర్వహించి ఉగాది మహోత్సవాకు వైభవంగా శ్రీకారం చుట్టారు. అయితే కన్నడ భక్తుల సౌకర్యార్థం గత 10 నుండి నిన్నటి వరకు 4 విడతలుగా శ్రీస్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కలిపించిన ఆలయ ఈవో శ్రీనివాసరావు ఈరోజు ఉగాది మహోత్సవాలు ప్రారంభం కావడంతో, నేటి నుండి ప్రతి ఒక్క భక్తునికి సౌకర్యవంతమైన దర్శన కల్పన కోసం, అలానే భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకునేందుకు శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఇప్పటికే కన్నడ భక్తులకు క్షేత్రంలో పలుచోట్ల చలువ పందిళ్లు శ్యామియనాలు, నీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు నేటి నుంచి మొదలైన ఉగాది మహోత్సవాలలో సాయంత్రం 5 :30 గంటలకు అంకురార్పణ,అగ్నిప్రతిష్టాపన పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీస్వామి అమ్మవారు బృంగివహంపై ఆశీనులై ప్రత్యేక పూజలందుకొని క్షేత్రపురవీధుల్లో గ్రామోత్సవంగా భక్తులకు దర్శనమిస్తూ బృంగివహంపై విహరించనున్నారు.

## ఎర్ర సముద్రంలో మునిగిపోయిన...

# 2300 టన్నుల జలాంతర్గామి

### ఆరుగురు దుర్మరణం!

- ఈజిప్టులో ఘోర ప్రమాదం సంభవించింది
- ఎర్ర సముద్రంలో మునిగిపోయిన పర్యాటక జలాంతర్గామి
- ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని, 14 మంది గాయపడ్డారు
- ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో దాదాపు
- 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం
- ఇప్పటివరకు రెస్క్యూ టీమ్ 29 మందిని సురక్షితంగా తరలించింది
- గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలింపు
- ఈ ప్రమాదం వెనుక గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు
- హుర్ఘడ ఈజిప్టులోని ఒక ప్రధాన పర్యాటక కేంద్రం
- ఇది అందమైన తీరప్రాంతాలు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందింది

ఈజిప్టులో భారీ ప్రమాదం సంభవించింది. హుర్ఘడ నగరానికి సమీపంలోని ఎర్ర సముద్రంలో పర్యాటక జలాంతర్గామి మునిగిపోచింది. ఈ ఘటనలో ఆరుగురు మరణించినట్లు తెలుస్తోంది. 14 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో దాదాపు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై అధికారులు దర్యాప్తునకు ఆదేశించింది.

ఈజిప్టులో ఘోర ప్రమాదం సంభవించింది. హుర్ఘడ నగరానికి సమీపంలోని ఎర్ర సముద్రంలో పర్యాటక జలాంతర్గామి మునిగిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారని, 14 మంది గాయపడ్డారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో జలాంతర్గామిలో దాదాపు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.



స్థానిక వర్గాల సమాచారం ప్రకారం, గురువారం(మార్చి 27) ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు రెస్క్యూ టీమ్ 29 మందిని సురక్షితంగా తరలించింది. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. అయితే, ఈ ప్రమాదం వెనుక గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. అదే సమయంలో, సాంకేతిక లోపం, భద్రతా ప్రమాణాలను విస్మరించడం లేదా ప్రతికూల సముద్ర పరిస్థితులు ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. హుర్ఘడ నగరం సమీపంలోని ఎర్ర సముద్ర తీరంలో పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల, ఈ ప్రమాదాల గురించి ఆందోళనలు పెరిగాయి. పర్యాటక జలాంతర్గాములపై భద్రతా తనిఖీలను కఠినతరం చేయాలనే ఒత్తిడి ఇప్పుడు ప్రభుత్వంపై పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత, ఎర్ర సముద్రంలో పనిచేస్తున్న ఇతర పర్యాటక జలాంతర్గాముల భద్రత గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ ప్రమాదంపై దర్యాప్తునకు అధికారులను ఆదేశించింది. ఈ సంఘటన ఎలా జరిగిందో తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. హుర్ఘడ ఈజిప్టులోని ఒక ప్రధాన పర్యాటక కేంద్రం. ఇది అందమైన తీరప్రాంతాలు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందింది. పర్యాటకులకు నీటి అడుగున అనుభూతిని అందించడానికి, ఇక్కడ అనేక రకాల పడవలు, జలాంతర్గాములు నడుస్తాయి. ఇటీవల సంవత్సరాలలో ఈ ప్రాంతంలో పర్యాటక పడవలు అనేక ప్రమాదాలకు గురయ్యాయి. అంతకుముందు, గత ఏడాది నవంబర్‌లో 'సీ స్టోరీ' అనే పర్యాటక పడవ మునిగిపోయింది. దీనిలో 11 మంది మరణించారు. 35 మందిని రక్షించారు. ఎర్ర సముద్రం ఒడ్డున జరుగుతున్న ఈ సంఘటనలకు సంబంధించి చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. గత ఐదు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో ఇలాంటి 16 ప్రమాదాలు జరిగాయని, వాటిలో చాలా మంది మరణించారని బ్రిటిష్ దర్యాప్తు బృందం గత నెలలో ఒక నివేదికలో వెల్లడించింది. గతంలో జరిగిన ప్రమాదాలకు సముద్రాలలో అలల ఎగసిపడే కారణమని ఈజిప్టు అధికారులు ఆరోపించారు. అయితే చాలా మంది పర్యాటకులు ఈ ప్రమాదాలకు భద్రతా ప్రమాణాలు లేకపోవడమే కారణమని ఆరోపించారు.

## గత పాలకుల అహంభావంతో పోలవరానికి

# తీవ్ర నష్టం : సీఎం చంద్రబాబు

**గత పాలకుల అహంభావం, తెలియనితనం, రాజకీయ వివక్షతో పోలవరం ప్రాజెక్టుకు నష్టం వాటిల్లిందని సీఎం చంద్రబాబు విమర్శించారు.**

**పోలవరం:** గత పాలకుల అహంభావం, తెలియనితనం, రాజకీయ వివక్షతో పోలవరం ప్రాజెక్టుకు నష్టం వాటిల్లిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. గోదావరి జలాల్లో 2 వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్తున్నాయని, అందులో 400 టీఎంసీలను వాడుకుంటే ఏపీని కరవు రహితం చేయవచ్చని అన్నారు. దీని కోసం ప్రాజెక్టు కట్టాలని 1941లోనే ప్రణాళికలు సిద్ధమయ్యాయని, అప్పుడు కట్టలేక ధవళేశ్వరం బ్యారేజీ కట్టారని గుర్తు



చేశారు. గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "విభజన చట్టంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా పెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా ఏర్పడటానికి జూన్ 2 డెడ్‌లైన్‌గా ఉంది. ఏడు మండలాలు తెలంగాణలో ఉంటే ప్రాజెక్టు పూర్తికాదు. జూన్ 2 దాటితే రెండు రాష్ట్రాలు బిల్లును ఆమోదించాలి. ఆ ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడం ప్రాజెక్టుకు దోహదమైంది. ప్రాజెక్టును పూర్తి చేయగలమనే ధీమాతో ముందుకెళ్లాం. పోలవరం ప్రాజెక్టును 73 శాతం పూర్తి చేశాం. పోలవరంపై 82 సార్లు వర్చువల్‌గా సమీక్షించాను. ప్రాజెక్టు ఆలస్యమవుతుందని పట్టిసీమ నిర్మాణం చేపట్టాం. ఎడమ ప్రధాన కాలువ పనులు కూడా వేగవంతం చేశాం. వైకాపా హయాంలో జరిగిన తప్పు.. చరిత్ర క్షమించరాని నేరం. జాతీయ ప్రాజెక్టు, ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. గతంలో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న సంగతి కూడా ఎవరికీ తెలియదు. కాఫర్‌డ్యామ్ సకాలంలో పని చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఊహించని నష్టం జరిగింది. ఐదేళ్లు ఏమీ చేయలేని పరిస్థితి. పీపీఏ అథారిటీ, కేంద్ర ప్రభుత్వం ముందే చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఒకసారి ఓట్లేసినందుకు రాష్ట్రానికి జీవనాడి లాంటి ప్రాజెక్టు దెబ్బతినే పరిస్థితి తీసుకొచ్చారు. పోలవరం విషయంలో నిపుణుల కమిటీ పరిశీలించింది. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మళ్లీ నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయ కక్షలతో రివర్స్ టెండర్ల పేరుతో ప్రాజెక్టుపై కక్ష తీర్చుకున్నారు. డయాఫ్రమ్‌వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతోంది. 2020లో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు 2027 డిసెంబర్‌కు పూర్తయ్యే పరిస్థితి ఏర్పడింది" అని చంద్రబాబు అన్నారు.

# సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.97.52 కోట్లు విడుదల

**అమరావతి:** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ అభివృద్ధికి కేంద్రం రూ.97.52 కోట్లు విడుదల చేసినట్లు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వదేశీ దర్శన్ స్కీమ్ 2.0 కింద బీచ్‌కు నిధులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో బీచ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇటీవల దిల్లీ పర్యటనకు వెళ్లిన దుర్గేశ్.. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసి బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకొని నిధులు మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరలో.. భారత్‌లో పర్యటించనున్న పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. భారత్ పర్యటనకు రావాల్సిందిగా ప్రధాని మోదీ చేసిన ఆహ్వానాన్ని తమ దేశాధినేత పుతిన్



అంగీకరించినట్లు రష్యా విదేశాంగశాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. "రష్యా అండ్ ఇండియా: టువర్డ్ ఏ బైలాటరల్ అజెండా" పేరుతో రష్యన్ ఇంటర్నేషనల్ అఫైర్స్ కౌన్సిల్ నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో లావ్రోవ్ మాట్లాడుతూ.. ఈ పర్యటన కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన ప్రధాని మోదీ.. తొలి అంతర్జాతీయ పర్యటన రష్యాలో చేసిన విషయాన్ని లావ్రోవ్ గుర్తుచేశారు. ఇప్పుడు తమవంతు వచ్చిందన్నారు. అయితే, పర్యటన తేదీలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇదిలాఉంటే, ప్రధాని మోదీ గతేడాది జులైలో రష్యాలో పర్యటించారు. ఐదేళ్ల వ్యవధి తర్వాత అక్కడ పర్యటించడం అదే తొలిసారి. అంతకుముందు 2019లో రష్యాలోని వ్లాదివోస్టోక్ నగరంలో నిర్వహించిన ఆర్థిక సదస్సులో మోదీ పాల్గొన్న సంగతి తెలిసింది. ఇటీవల రష్యా పర్యటన సందర్భంగా భారత్‌కు రావాలని పుతిన్‌ను మోదీ ఆహ్వానించారు. అమెరికా నుంచి టారిఫ్‌ల ముప్పు, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపునకు సంప్రదింపులు జరుగుతోన్న సమయంలో పుతిన్ భారత్‌లో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## రేషన్ కార్డుదారులకు..

# రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్


ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీకి సన్నాహాలు చేస్తోంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలి. ఈ స్థాయిలో బియ్యం కావాలంటే 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అవసరం. ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. రాష్ట్ర జనాభాలో 84 శాతం మందికి సన్నబియ్యం పంపిణీ జరగనుంది.

### కొత్తపేట నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన విళ్ల మారుతీని

## అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట మార్చి 27 సూర్య న్యూస్ :** కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్ ను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.పాలక మండలి సభ్యులంతా కలిసికట్టుగా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.అభివృద్ధి కూడా గ్రామంలో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో కంఠంరెడ్డి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, బండారు బుల్లితాత,మిడే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయితీ పాలకవర్గం మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### పదవ తరగతి పరీక్షలు చీఫ్ నిర్లక్ష్యంతో

## విద్యార్థి సంవత్సరం శ్రమ వృధా

**న్యాయం కోసం విద్యార్థి తండ్రి వేడుకోలు**

**చీఫ్ పై చర్యల కోసం విద్యార్థి సంఘాల డిమాండ్**

**రామాపురం మార్చి 27 సూర్య న్యూస్ :** రాయచోటి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాపేట' ఏ' సెంటర్ నందు పదవ తరగతి పరీక్షలకు చీఫ్ సూపర్డెంట్ గా ఉన్న శివకుమార్ రెడ్డి నిర్లక్ష్యంతో ఒక విద్యార్థి బంగారు భవిష్యత్తు మసక బారింది. ఈ విషయమే అన్నమయ్య జిల్లా ఈనాడు దినపత్రికలో వార్త కూడా ప్రచురితమైంది. 26-03-2025 బుధవారం నాడు జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్ష రాసిన విద్యార్థికి అవసరమైన అడిషనల్ షీట్ విద్యార్థికి ఇవ్వకపోవడం వల్ల సంవత్సరం అంతా అతను చదివిన చదువు వృధాగా మారింది.నిబంధన ప్రకారం 12 పేజీల బుక్లెట్ విద్యార్థి రాసిన తర్వాత విద్యార్థికి ఇంకా అదనంగా అడిషనల్ బుక్లెట్ అవసరమైతే ఇవ్వవలసి ఉంటుంది. ఈ విషయమై తాను ఇంకా కొన్ని ప్రశ్నలకు జవాబులు రాయవలసి ఉందని, అందుగాను తనకు అడిషనల్ బుక్ లెట్ ఇవ్వాలని విద్యార్థి ఎంత ప్రాధేయపడిన చీఫ్ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు.అడిషనల్ బుక్లెట్ ఇచ్చేది లేదని తెగేసి చెప్పారు. దీంతో ఎంతో కష్టపడి చదివిన తన బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అయిన పదవ తరగతి పరీక్షను ఆ విద్యార్థి సరిగా రాయలేకపోయారు. పరీక్ష అయిపోయిన తర్వాత జరిగిన విషయాన్ని కన్నీటిపర్యంతమై తన తండ్రికి ఆ విద్యార్థి ఫిర్యాదు చేశారు.ఈ విషయమై ఫిర్యాదుని అన్నమయ్య జిల్లా డీఈఓ కు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. తన కొడుకు కు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తన కొడుకుకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా పరీక్ష విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన చీఫ్ సూపరింటెంట్ శివకుమార్ రెడ్డి పై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై విద్యార్థి తండ్రి తో పాటు విద్యార్థి సంఘాలు పాఠశాల విద్యాశాఖ కమిషనర్, విద్యాశాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు.

## రాయచోటిలో మండల ఉపాధ్యక్ష- 2 వైసిపి కైవసం

**2వ మండల ఉపాధ్యక్షురాలు గా శిబ్యాల-1 ఎంపీటీసీ బోడిరెడ్డి నాగసుబ్బమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక**

**రామాపురం మార్చి 27 సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రం రాయచోటి మండల 2వ ఉపాధ్యక్షురాలు పదవిని వైసిపి కైవసం చేసుకుంది. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎన్నికల అధికారి లక్ష్మీపతి, ఎంపీడీవో వెంకటేష్ లు మండల ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు హైజరుకావాల్సిన వారిలో మొత్తం పది మంది ఉండగా అందులో ఇద్దరు చనిపోయారు. మరో ముగ్గురు గైర్హాజరు అయ్యారు. మిగిలిన ఐదుమంది ఎంపీటీసీ సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. ఈ క్రమంలో శిబ్యాల -1 ఎంపీటీసీ బోడిరెడ్డి నాగసుబ్బమ్మ పేరును యండపల్లి ఎంపిటిసి సైకం జైపాల్ రెడ్డి 2వ ఉపాధ్యక్షురాలుగా ప్రతిపాదించారు. శిబ్యాల 2 ఎంపిటిసి పల్లపు రాజమ్మ ప్రతిపాదనను బలపరిచారు. మరో నామినేషన్ రాకపోవడంతో ఎన్నికల అధికారులు బోడిరెడ్డి నాగసుబ్బమ్మను వైసీపీ మద్దతులాలుగా ధ్రువీకరించారు. దీంతో ఆమె రాయచోటి మండల రెండవ ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈమేరకు అధికారులు బోడిరెడ్డి నాగసుబ్బమ్మను ఎన్నుకున్నట్లు ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.



### ఘనంగా హీరో రామ్ చరణ్

## జన్మదిన వేడుకలు

**రామాపురం మార్చి 27 సూర్య న్యూస్** ఘనంగా గ్లోబల్ స్టార్ రాంచరణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు & గుట్ట బాబు గురువారం ఉదయం రాయచోటి పట్టణ పరిధి లోని భాను హరి రెసిడెన్సీ తన ఆఫీసు నందు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన శుభ సందర్భంగా రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షులు చిన్నారి ఆయరాం గారి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ముందుగా హనుమాన్ జంక్షన్ నందు ఆంజనేయస్వామికి పూజా కార్యక్రమాలు చేసి రామ్ చరణ్ గారి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆ దేవుని వేడుకోవడం జరిగిందని టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు & గుట్ట బాబు తెలిపారు.



## ఉప సర్పంచ్ గా బోయ లక్ష్మీదేవి ఏకగ్రీవంగా ఎన్నిక



**పామిడి మార్చి 27 సూర్య న్యూస్** మండల పరిధిలో ని రామగిరి గ్రామం నందు ఉప సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గ్రామానికి చెందిన బోయ లక్ష్మీదేవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా ఉప సర్పంచ్ గా ఎన్నిక కాబడిన బోయ లక్ష్మీదేవి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు. గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ తన ఈ ఉప సర్పంచ్ గా కావడానికి కృషి చేసిన గ్రామ టీడీపీ నాయకులకు ధన్యవాదములు అలాగే తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో వడ్డే ఆనంద, సుదర్శన్ బాబు, ఏం స్వామి, మహానంది, వెంకటరాముడు మరియు టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిత్యం ట్రాఫిక్ జామ్ తో బోగోలు ప్రధాన కూడలి

**పట్టించుకోని పోలీసులు ...పోలీస్ అవుట్ పోస్టు ఉన్న ఉపయోగం నిల్ ...ట్రాఫిక్ నీ నియంత్రించేవారు ఎక్కడ..!**

**కావలి మార్చి 27సూర్య న్యూస్ :** వరుస ట్రాఫిక్ జామ్ తో బోగోలు బెంబేలెత్తుతుంది.అసలే ఎండాకాలం, 20 నుండి 30 నిమిషాల వరకు గేటు వేయడం,ప్రయాణికు ల అగాచాట్లు పడడం అంతా షరా మామూలే... ఇలా బోగోలు మండలంలో ప్రధాన కూడలి వద్ద వరుస ప్రమాదాలు వరుస ట్రాఫిక్ జామున్ తో నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు బోగోలు మండల వాసులు.రోజు సాయంత్రం పోలీస్ పహరా ఉండేది. రోజు సాయంత్రం పోలీస్ అవుట్ పోస్ట్ వద్ద ఎవరో ఒక కానిస్టేబుల్ ఉండి పర్యవేక్షించేవారు. అయితే గత కొద్ది నెలలుగా బోగోలు మండలానికి ఏం దరిద్రం పట్టుకుందో గాని వరుస ట్రాఫిక్ జామలతో బోగోలు మండల వాసులు బెంబేలు ఎత్తుతున్నారు.. ఇటీవల బోగోలు 144 ఎల్సి గేట్ వద్ద ఒక బస్సు ఒక లారీ ఒక ద్విచక్ర వాహనం ప్రమాదం చోటు చేసుకోగా అక్కడ స్థానికులు బిట్రగుంట పోలీస్ వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న





పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తూతూ మంత్రంగా మమా అనిపించారు. ఇది ఇలా ఉండగా బోగోలు మండలంలో రాత్రి సమయంలో 7:00 నుండి 8:30 మధ్య విపరీతమైన ట్రాఫిక్ జామ్ అలాగే వరుసగా లారీలు వెళ్లడం లోడ్ కు మించి ట్రాక్టర్లు వద్దు తీసుకుని వెళ్లడం బస్సు ప్రయాణికులు.. ఒక్కదాని తర్వాత ఒకటి వెళ్ళల్సి ఉండగా అతివేగంతో ఎవరికి వాళ్లు ముందుకు వెళ్లాలని ఉత్సాహంతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి..వీటిని నియంత్రించేందుకు పోలీస్ కనపడరు.. పోలీసులకి సమాచారం అందించినా కానీ తూతూ మంత్రంగానే ఉంటుందని పలువురు మాట్లాడుకోవడం విశేషం. బోగోలు ప్రధాన కూడలిలో టీ దుకాణాల వద్ద, టిఫిన్ సెంటర్ల వద్ద వాహనాలు నిలిపివేయడంతో ప్రధాన కూడలి కుదించుకుపోతుంది.వన్ వే కావడంతో అసలు రోడ్డు ఉందా లేదా అనే డైనమా లో ప్రయాణికులు ఉన్నారు..బోగోలు ప్రధాన కూడాలి లో పోలీస్ అవుట్ పోస్టింగ్ ఉన్న ఉపయోగం అంతంత మాత్రమే.. కానిస్టేబుల్ రావడం అక్కడ ఫోటో తీసుకోవడం వెళ్లిపోవడం తప్ప ట్రాఫిక్ ని కంట్రోల్ చేయటం లేదనే వాదన మండలంలో వినిపిస్తుంది. ఇకనైనా దీనిపైన పోలీసు ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

### పేద విద్యార్థినికి అండగా...

## బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ, నాయుడుపేట రోటరీ క్లబ్

**తిరుపతి /నాయుడుపేట మార్చి 27సూర్య న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులు పడుతూ నర్సింగ్ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని శ్రీలక్ష్మికి నాయుడుపేట రోటరీ క్లబ్ వారు అండగా



నిలిచారు.నాయుడుపేట మున్సి పాలిటీలో పారిశుద్య కార్మికురా లుగా పనిచేస్తున్న రాజేశ్వరి కుమార్తె శ్రీలక్ష్మి తల్లి సంపాదన పై ఆధారపడి ఇబ్బందులు పడుతూ నర్సింగ్ చదువుకుం టుంది. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బెస్ట్ రన్నర్స్ యుఎస్ఏ మునగాల కృష్ణారావు ఆర్థిక సహాయంతో గురువారం నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెసల జయరాజు గోపాల్ విద్యార్థినికి ఒక లక్ష 20వేల రూపాయల నగదును అందజేశారు. విద్యార్థిని శ్రీలక్ష్మి నాలుగు సంవత్సరాల నర్సింగ్ చదువుకు అవసరమయ్యే ఖర్చు రోటరీ క్లబ్ భరిస్తుందని ఆయన తెలిపారు.విద్యా,వైద్యం, ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధికి నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రాధాన్యత ఇస్తుందని ప్రెసిడెంట్ పెసల జయరాజ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, మునగాల కృష్ణారావు, లాయర్ సోమశేఖర్, ట్రినిటీ చైర్మన్ నాగార్జు, సుబ్రహ్మణ్యం, మరియు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటింటికి వెళ్లి ఈ కెవైసి చేస్తున్న

## టిడిపి వార్డ్ ఇంచార్జ్ కత్తుల బాబ్జి

**ధర్మవరం మార్చి 27 సూర్య న్యూస్** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచన మేరకు ధర్మవరం 18 వ వార్డు గాంధీనగర్ సచివాలయం ఈ కెవైసి అవగాహన కార్యక్రమం జరిగింది అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు సర్వే ప్రా ముఖ్యతను వివరించారు ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన వెంటనే సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్టోర్ డీలర్ నాగరాజు, 18 వ వార్డు టిడిపి ఇంచార్జ్ కత్తుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



### పారదర్శక పాలనే...

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్**

**విజయవాడ మార్చి 27 సూర్య న్యూస్ :** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి సుమారు 42,41,628 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయం లో గురువారం కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కూటమి నాయకులతో కలిసి అడ్డూరి శ్రీరామ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి పేద జీవితాలతో చెలగాటం ఆడారన్నారు.కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న నిరుపేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ ఎంతో ఊరట కలిగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యే ఆర్థిక సాయం పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలనను అందిస్తూ ఆన్ లైన్ లోనే దరఖాస్తులు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు స్టేటస్ తెలుసుకునేలా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఇప్పటివరకు పశ్చిమ నియోజకవర్గంలో 109 మంది లబ్ధిదారులకు రికార్డు స్థాయిలో సుమారుగా 1 కోటి రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు యేదుపాటి రామయ్య, శివాజీ ముదిరాజ్, గుర్రంకొండ, ధీటి ప్రభుదాస్, కొప్పుల గంగాధర్, సోంపాక చినబాబు, ప్రదీప్ రాజ్, కొమరశేరిత్, మామిడి భాస్కర్, నెలకుర్తి వెంకటరావు, షేక్ సుభాని, పీవీ చిన్న సుబ్బయ్య, వై విశ్వేశ్వరరావు, దేవిన హరిప్రసాద్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, రుద్రపాటి వెంకటేష్, దేవిన హరిప్రసాద్, కొనికి కొండయ్య, పల్లె పోగు ప్రసాద్, నున్న కృష్ణ, దొడ్డ రాజా, హనుమంతు, పిట్టల సాంబశివరావు, దొనపాటి కృష్ణారెడ్డి, పితాని పద్మ, ఒమ్మి అన్నపూర్ణ, రౌతు రమ్యప్రియ, తదితరులు పాల్గొన్నారు.

### మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం

## నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట మార్చి 27 సూర్య న్యూస్** గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు గురువారం వాడపాలెం కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం,ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అధికారులను ఆదేశించారు.



# అజ్ఞాతంలోకి బెట్టింగ్ బాబు చంద్రబాబు...!

**వందల కోట్ల వ్యాపారం.. పదుల సంఖ్యలో ఆత్మహత్యలు.. బెట్టింగ్ యాప్ లను ఆపేదెలా..?**

**బెట్టింగ్ యాప్ ల పేరుతో వందల కోట్లు అక్రమ సంపాదన**

**రోజుకు పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చోటు చేసుకుంటున్నాయి..! ...పట్నమే కాదు ప్రతి పల్లెకూ విస్తరించింది బెట్టింగ్ మార్కెట్**

**పెద్దపంజాణి మార్చి27 సూర్య న్యూస్ :** చిత్తూరు జిల్లా లోని పెద్దపంజాణి మండలం రాయల పేటలో కొల్లాం చంద్రబాబు (36) చిన్నపాటి మొబైల్ షాపు ఏర్పాటు చేసుకొని చిన్న చిన్న రిపేర్లు చేసుకుంటూ ఆన్ లైన్ బెట్టింగుల పై ఆసక్తి తో పలు ముఠాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని,తానే స్వయంగా రాడా ఎక్సేంజ్ అనే పేరుతో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగులు కొనసాగించడం మొదలు పెట్టాడు.ఇది మొబైల్ లో ఎవరికీ కనిపించని డార్క్ నెట్ వర్క్ .ఇతని మోసాలకు ఈ మాడేళ్లలో వేలమంది బలైనట్లు తెలుస్తుంది.ఇలా సంపాదించిన రూపాయలతో సొంతగ్రామమైన రాయలపేట లో విలాసవంతమైన భవనం,అందులో ఫేస్ లాక్ డోర్లు ఏర్పాటు చేసుకున్నాడు.అంతే కాదండోయ్ ఇతని ఆస్తులు మన రాష్ట్రం లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఉన్నట్లు సమాచారం ,బెంగళూరు,చెన్నై,ముంబై వంటి నగరాలలో మాఫియాతో కూడా సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తుంది.ఇతని ప్రవేట్ బెట్టింగు ఆప్ లో మోసపోయిన బాధితులువేలల్లోఉన్నట్లుతెలుస్తుంది.బాధితులు అనేక రంగాలలో వాళ్ళుగా సాఫ్ట్ వేర్ ,టీచర్లు,స్టూడెంట్లు,పోలీసులు




కూడా ఉన్నట్లు సమాచారం పెద్దపంజాణి మండలం నేలపల్లి కి చెందిన ఒక యువకుడు చంద్ర బాబు మాటలు విని క్రికెట్ బెట్టింగులో సుమారు 70 లక్షలు పోగొట్టుకున్నట్లు రెండు నెలల క్రితం పెద్దపంజాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇరువురు అధికార పార్టీ నాయకులు కావడం తో ఈ పంచాయతీ ఒక ముఖ్యనేత వద్దకు చేరినట్లు సమాచారం అక్కడక్కడ వినిపిస్తున్నాయి.పెద్దపంజాణి పోలీసులు



కేసునమోదు చేసి,ఈ మధ్య చంద్రబాబు ముఖ్య అనుచరుడిని అరెస్టు చేసినట్లు తెలిసింది.ఐతే చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో సహా పరారైనట్లు సమాచారం,ఇ విషయం పైన గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ను వివరణ కోసం చరవాణి లో ప్రయత్నించగా ఆయన చరవాణి తీయలేదు.

సూర్య

శుక్రవారం 28 మార్చి, 2025

## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్...

# జన్మదిన వేడుకలు

**ఆదోని మార్చి (రూరల్) 27 సూర్య న్యూస్** మండల పరిధిలో బసరకోడు గ్రామంలో ఉచిత త్రాగునిరు సరఫరా చేయడం జరిగింది.రామ్ చరణ్ వీరాభిమాని సాయికుమార్ , సీనియర్ అభిమాని రమణ, అఖిలభారత చిరంజీవి అధ్యక్షులు చిరుత రాజశేఖర్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు యం.తాహేర్ వలి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలని సేవా భావం కలిగిన మెగా అభిమానులు ఉచిత త్రాగునీరు బసర కోడు గ్రామానికి రెండు మంచినీటి ట్యాంకర్లతో త్రాగునీరు అందించడం జరిగింది. మెగాస్టార్ ఆశయం మేరకు సేవా భావంతో రక్తదానం మరియు ఉచిత మంచినీటి మరియు పట్టణ మాతా శిశువు ఆసుపత్రి దగ్గర భోజనం కార్యక్రమం చేపట్టడం జరిగింది. మెగాస్టార్ స్ఫూర్తితో మరింత సేవా కార్యక్రమాలు చేయటానికి దారి చూపిన ఆయన బాటలో నడుస్తామని తెలియజేశారు గ్రామ ప్రజలు మెగా అభిమానులు గ్లోబల్ స్టార్ కొణిదల రామ్ చరణ్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మెగా అభిమానులు వీరేష్, గౌస్, వలి, రాజు జనసేన నాయకులు అంజి యాదవ్, మహేష్ బసర కోడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 200 వందల నిరుపేదల కుటుంబాలకు

# రంజాన్ సరుకులు పంపిణీ

**ధర్మవరం మార్చి 27 సూర్య న్యూస్ :** పట్టణం లో పిఆర్టి స్ట్రీట్ షాదీ మహల్ లో హజ్రత్ టిప్పు సుల్తాన్ టీం ధర్మవరం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజున ముస్లిం మైనార్టీ నిరుపేదల కుటుంబాలకు 200 మందికి పైగా రంజాన్ నిత్య వసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా హజరత్ టిప్పు సుల్తాన్ (రహంతుల్లా ఆలై) ధర్మవరం టీం సభ్యుల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కరోనా లాక్డౌన్ సమయంలో దాతల సహకారంతో ఆక్సిజన్ సిలిండర్స్ అందించామని అదేవిధంగా ప్రతి నెల కొన్ని కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి రంజాన్ మాసంలో పేద ప్రజలు సంతోషంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 వందల మందికి పైగా పేద కుటుంబాలకు సరుకులు అందజేశామని తెలిపారు దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హజరత్ టిప్పు సుల్తాన్ రహంతుల్లా ఆలై ధర్మవరం టీం సభ్యులతోపాటు ధర్మవరం టౌన్ ముస్లిం మైనారిటీ పెద్దలు, మత గురువులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ మాసం ముస్లింలకు...

# ఎంతో పవిత్రమైనది

**: గాలివీడు సమరసింహారెడ్డి**

**రామాపురం మార్చి 27 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామాపురం మండలం రాచపల్లి గ్రామం గాలివీటి నాగేంద్ర రెడ్డి కుమారుడు గాలివీడు సమరసింహారెడ్డి ఆధ్వర్యంలో జుమ్మా మసీదు ఇఫ్తార్కు విందు నిర్వహించడం జరిగింది. పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదర భావం, ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని గాలివీటి నాగేంద్ర రెడ్డి కుమారుడు గాలివీటి సమరసింహారెడ్డి పేర్కొన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో విశ్వశాంతికి ఆ అల్లాహ్ ను ప్రార్తించ డం జరుగుతుందని పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని అభినందనీయం అన్నారు. కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు.సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలివీటి నాగేంద్ర రెడ్డి, వసంత శివ కుమార్ రెడ్డి, షేక్ గౌస్ ముదిన్ మత పెద్దలు తదితరులు ఉన్నారు.



## నిరుపేద కుటుంబాలకు ఉగాది, రంజాన్

# పండుగ కిట్లను అందించిన స్ఫూర్తి సేవా సమితి

**డోన్ మర్చి 27 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో గల కొన్ని నిరుపేద కుటుంబాలకు స్ఫూర్తి దాతల సహకారంతో ఉగాది, రంజాన్ పండుగ కిట్లను అందించడం జరిగింది. పండుగ సరుకులను అందుకున్న పేదలు సాయం అందించిన దాతలకు, సేకరించి ఇంటికి తెచ్చి ఇచ్చిన స్ఫూర్తి టీమ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉగాది, రంజాన్ కిట్లకు సాయం అందించిన దాతల దేవుళ్ళకు పేరు పేరున స్ఫూర్తి సేవా సమితి తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమలో స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు, సభ్యులు భాస్కర్, నారాయణ స్వామి, అంజి యాదవ్, వసంత్, శివయ్య, కోచెర్వు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అయోమయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు..!

## ప్రభుత్వ సర్వర్ లో సాంకేతిక లోపం... ఆందోళనలో దరఖాస్తుదారులు

**మహబూబాబాద్ మార్చి 27 సూర్య న్యూస్:** బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఆసరా కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకమును ప్రవేశపెట్టింది.ఈ పథకంలో లబ్ధి పొందేందుకు పలువురు బిసి,ఓసి,ఎస్టి,ఎస్సి సామాజిక వర్గాలకు కుల, ఆదాయ సర్టిఫికెట్ మంజూరి కోసం తాహశీల్దార్ కార్యాల యం చుట్టూ తిరుగుతూ తమ సర్టిఫికెట్ల మంజూరి కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం.రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఆఖరి తేదీ ఏప్రిల్ 5వ తారీఖున కావడంతో కుల,ఆదాయ సర్టిఫికెట్,ఓసిలో ఆర్థికంగా వెనుక బడిన వారికి ఈడబ్ల్యుఎస్ మంజూరు కోసం తాహశీల్దార్ కార్యాల యంలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ సైట్ సాంకేతిక లోపంతో సరిగ్గా పనిచేయకపోవడంతో బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.ఓసి కులాల వారికి ఆదాయం ధృవీకరణ మంజూరి అయితేనే రెవిన్యూ అధికా రులు ఈడబ్ల్యుఎస్ మంజూరి అవుతుంది.గడువు ముంచుకొ స్తున్న తరుణంలో గడువు పెంచాలని పలువురు నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.దీనిపై తహసీల్దార్ బి.విజయను వివరణ కోరగా రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు కోసం మండలం నుండి యువత నుండి వందల సంఖ్యలో కుల,ఆదాయ ధ్రువీకరణ దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.వాటిని మా సిబ్బంది ఎంక్వయిరీ చేసి సర్టిఫికెట్ మంజూరి పనిలో ఉన్నారు.ప్రభుత్వ సైట్లో సాంకేతిక లోపంతో కొంత ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. దీనితో సర్టిఫికెట్ల మంజూరి కొంత ఆలస్యం జరుగుతున్నట్లు పేర్కొన్నారు.







## ధర్మవరం 26వ వార్డు పి4 సర్వేపై

# అవగాహన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 27 సూర్య న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచన మేరకు ధర్మవరం 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం పి4 సర్వే అవగాహన కార్యక్రమం జరిగింది అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు సర్వే ప్రాముఖ్యతను వివరించారు ప్రజలు తమ సమస్యలను తెలియజేసిన విధంగా రహదారులు, తాగునీరు, మురుగు. కాలువ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో టైలర్ గోపాల్, చీమల నాగరాజు, ఉపేంద్ర, నరసింహులు, హరి, చంద్రాయుడు, అనిల్, అఖిల, రసీద్ షఫీ, నగంజి నాగేంద్ర, బాలకృష్ణ, వీరేష్, అరుణ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.







## ఆంధ్రప్రదేశ్‌లో తొలి బిజెపి

# ఎంపీపీగా తేతలి సుమ

**బిక్కవోలు మార్చి 27సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుల





ఎన్నిక జరిగింది ఈ ఎన్నికలలో మండల అధ్యక్షురాలుగా బిజెపి నాయకురాలు తోసిపూడి ఎంపీటీసీ సుమ సూర్యచంద్ర నారాయణరెడ్డి తేతలి ఏకగ్రీవముగా ఎన్నికయ్యారని ఎంపీడీవో శ్రీనివాస్ తెలియజేశారు.అనంతరం నూతనంగా నియమింపబడ్డ సుమకు స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు ఇదిలా ఉండగా గతంలో వైకాపా ఆదిపత్యంతో ఎంపీపీగా ఉన్న ఆమె శాసనసభ ఎన్నికల అనంతరం రాజీనామా చేయడం జరిగిన విషయం విదితమే అనంతరం 9 నెలల వరకు వైకాపా ప్రభుత్వం ఇంచార్జ్ ఎంపీపీ తో కాలం వెళ్లబుచ్చుతుండగా కోటల ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నూతన అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉండగా బిజెపి ఎంపీటీసీ కేతల సుమని ఏకగ్రీవంగా బిక్కవోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడం జరిగిందని దీనికి సహకరించిన ఓటమి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలియజేశారు అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు

## గొల్లల మామిడాడ ఫ్యామిలీ

# హెల్త్‌క్లబ్ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి

**పెదపూడి మార్చి 27 సూర్య న్యూస్:** అనపర్తినియోజకవర్గంపెదపూడి మండలం గొల్లల మామిడాడ లోగల జిఆర్ఎస్ఏ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం రాత్రి



మండల డిప్యూటీ తహసిల్దార్ జె గోవింద్ ప్రధాన ఎన్నికల అధికారిగా ఎన్నికలు నిర్వహించ బడ్డాయి. ఈ ఎన్నికలలో గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి భాస్కర రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు, ఈయన గతంలో ఒక సేవా సంస్థ అధ్యక్షునిగా పనిచేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.అధ్యక్షుని ఎన్నిక అనంతరం క్లబ్ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ద్వారంపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తాననిక్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో గొల్లల మామిడాడ జి ఆర్ ఎస్ ఏ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, మాజీ ఛాంబర్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారపూడి వెంకటరెడ్డి (చింతపండు), సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి, సబ్బెళ్ళసూరన్న బాబు, కొవ్వూరి వెంకటరెడ్డి (చైతన్య), ద్వారంపూడి బ్రహ్మానంద రెడ్డి, ద్వారంపూడి జగదీశ్వర్ రెడ్డి, ప్రత్యూష మురళి తదితరులు పాల్గొన్నారు.

## జమియత్ ఉలమా ఎ హింద్ కమిటీ ఆధ్వర్యంలో

# రంజాన్ కిట్లు పంపిణీ

**గోరంట్ల మార్చి 27 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జమీయత్ ఉలమా ఏ హింద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం కుల మతాలకతీతంగా 800 మంది నిరుపేదలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జమియత్ ఉలేమా హింద్ 100 సంవత్సరాల పైన చరిత్ర కలిగిన కమిటీ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు గోరంట్ల జమియత్ ఉలమా శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్, చిన్న పిల్లలకు ఒడుగులు (ఖత్నా) పేద ఆడపిల్లలకు పెళ్ళికి ఆర్థిక సహాయం, అలాగే ప్రతి ఏడాది రంజాన్ మాసంలో నిరుపేదలకు కులమతాలకు అతీతంగా రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జమియత్ ఉలమా కమిటీ అధ్యక్షులు మౌలానా షఫివుల్లా, మౌలానా ముజీబ్ రహ్మాన్, అబ్దుల్లా మౌలానా, మౌలానా ముజీబుల్లా, మౌలానా అతావుల్లా, మౌలానా జావీద్, మౌలానా షానవాజ్, ముఫ్తి అబుఫైజ్, కలీముల్లా, మునాఫ్, హారున్, ముస్తఫా, ముఖ్తియార్, ఆరిఫ్, అజ్మతుల్లా, ఇసహాక్, బాబా, ఇనాయతుల్లా మరియు కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.




# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఈతకోట గ్రామంలోని జెడ్పిపాఠశాలలో అవగాహన ..కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్

**రావులపాలెం మార్చి 27 సూర్య న్యూస్:** పిల్లల పట్ల తల్లీ తండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం నాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావుల పాలెం పోలీస్ వారి ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు తల్లీ తండ్రులకు అవగా హనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఫోన్ యాప్ల ఇన్ స్టాగ్రామ్ ఆన్ లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞానవ్యక్తుల వలలో పడకండన్నారు ఇదే పనిగా కొంతమంది వ్యక్తులు, అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు. మద్యం గంజాయి మత్తుకు బానిసలవున్నారని ఇటువంటి వ్యక్తులపై అప్రమ త్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లీ తండ్రులు చూసుకుంటూ ఉండాలని కోరారు. సెల్ ఫోన్లు చెడు మార్గానికి కాకుండా, మంచికి వినియోగించుకోవా లన్నారు. విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని, కోరుకునే తల్లీ తండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయుల మాటలను గౌరవించాలన్నారు. ఆన్ లైన్ గంజాయి క్రికెట్ బెట్టింగ్ ర్యాగింగ్ జూదం నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహనా కల్పించారు. అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ర్యాగింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, డ్రగ్స్ గంజాయిలాంటి వ్యసనాలకు బానిస కాకుండా, దూరంగా ఉండాల న్నారు. చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు. బండ్ల మీద, ప్రయాణిం చేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగు తున్నారన్నారు. చూస్తుండగానే కుటుం బలో వ్యక్తి మరణిస్తే,ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యి పోయి, చాలా నష్టపోయిన కుటుంబాలను సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నాంమని దీనిపై అవగాహన పెంచుకుని నడుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు.ఎస్సై.యన్ రాము. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాదుగుల సుందర రామలక్ష్మణ శర్మ. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కె.వి కృష్ణారెడ్డి.పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్. గ్రామ పెద్దలు. మహిళలు తదితరులు. పాల్గొన్నారు.






EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అప్పులతో ఆత్మహత్యలు చేసుకున్న...

# కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలి

**ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య**

**చింతలపూడి మార్చి 27 సూర్య న్యూస్ :** దురదృష్టవశాత్తు వ్యవసాయ అప్పులతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలురైతు బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించే విధంగా



రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన నూతన కౌలు రైతుల చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు పి. సోమశేఖర్ ,కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొంత కృష్ణ తదితరులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం యర్రగుంట్లపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు అందజేయాలని కోరారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 మంది పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇందులో 90 శాతం మంది కౌలురైతులేనని గుర్తింపు కార్డులు లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఏడు లక్షలు నష్ట పరిహారం పొందలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. భూయజమాని ప్రమేయం లేకుండా నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేస్తే ఆత్మహత్య చేసుకున్న కౌలురైతుల కుటుంబాలకు కనీసం ఎక్స్ గ్రేషియా వచ్చే అవకాశం ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాకముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న కౌలుకుటుంబాలను పరామర్శించి సొంతంగా ఆర్థిక సహకారం చేశారన్నారు.ఈ 10,నెలల కాలంలో ప్రతిరోజు ఏదో ఒక మూల కౌలురైతుల ఆత్మహత్య జరుగుతుంటే కనీస పరామర్శించే పరిస్థితి కూడా లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే నాటికి ఆర్డినెన్స్ రూపంలోనైనా నూతన కౌలు తీసుకొచ్చి కౌలురైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జంగా రామచంద్రారెడ్డి, కౌలురైతుల సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి కుప్పాల సురేష్,ఉమ్మడి శ్రీను, జూట్రూ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

### వైయస్ సుశీలమ్మ నేత్రదానం..

# ఇద్దరు అంధులకు చూపు

**పులివెందుల మార్చి27సూర్య న్యూస్:** పులివెందుల పట్టణం చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లోని వైయస్ సుశీలమ్మ (84 సంవత్సరాలు) మరణించడం తో ఆమె భర్త వైయస్ ఆనంద్



రెడ్డి, కుమారుడు వైయస్ రాజేష్ రెడ్డి, కుమార్తె లు వైయస్ సునీత, సాధన లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో దుఃఖం లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులు సమయస్ఫూర్తి తో నేత్రదానానికి అంగీకరించి 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకుబంధువులు,సన్నిహితులు,సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

### పాస్టర్ ప్రవీణ్ మృతిపై...

# నిజా నిజాలను నిగ్గు తేల్చాలి

**అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ సంఘం డిమాండ్**

**పులివెందుల మార్చి 27సూర్య న్యూస్:** ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగించిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రవీణ్ మృతిపై నిజా నిజాలను నిగ్గు




తేల్చి కారకులైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ వారు పేర్కొన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని జె.సి.ఎం చర్చిలో వారు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ ఆర్.ప్రశాంత్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగించింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడే ఆదరణ కలిగించాలని ప్రార్థించుచున్నామని తెలిపారు. ప్రవీణ్ యాక్సిడెంట్ వల్ల చనిపోయారని అనుకున్నంతలోనే ఇది అనుమానాస్పద మృతి అనే వార్త వెలుగులోకి వచ్చిందని పెద్దలైన వారు అనేకమంది స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి పరిశీలించి ఇది కచ్చితంగా హత్య అని ఉద్దేశపూర్వకంగా ఆయనను చంపారంటూ తెలియజేస్తున్నారని అన్నారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయంలో అధికారులకు సూచనలు ఇవ్వడం ప్రత్యేకంగా ఒక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టడం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో స్పందించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. నిక్కచ్చిగా విచారణ జరిపి నిజానిజాలను బయటకు తీయాలని అన్నారు. ఒకవేళ ఈ కేసుని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరిగినట్లయితే ఏ మాత్రం సహించేది లేదని న్యాయము జరిగేంత వరకు పోరాడుతామని ఎంత దూరమైన వెళ్లడానికి వెనకాడేది లేదని మీడియా ద్వారా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. మన భారతదేశంలో హైందవ సహోదరులు మహమ్మదీయ సహోదరులు క్రైస్తవ సహోదరులు అన్నదమ్ముళ్ల కలిసి మెలిసి జీవిస్తున్న తరుణంలో కొందరు మతోన్మాదులు మత విద్వేషాలని రేకెత్తిస్తూ అనామకులకి మత పిచ్చిని తలకెక్కించి సమాజంలో మత భేదాలను పుట్టిస్తూ ఉన్నారు. అటువంటివారు పద్ధతి మార్చుకోవాలని లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి.ఉదయ్ కిరణ్, సెక్రెటరీ ఓ.దేవరాజు, ట్రెజరర్ జే.కృపా రాజు, జాయింట్ సెక్రెటరీ ఎం.క్రాంతి రాజ్, పాస్టర్ సి.అశోక్, పాస్టర్ కే.డేవిడ్ రాజు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా

# మదరాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక

**ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 27సూర్య న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా మదరా?న్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా



ఎన్నిక అయినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నిక కి సంబంధించి మదరా?న్ ఇలియాజ్ ఖాన్ నుండి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ నామినేషన్ పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ ఇవడం జరిగిందన్నారు.. అందులో భాగంగా



ఉదయం 10 గంటల లోపు నామినేషన్లు తీసుకోవాల్సి



ఉందన్నారు.10 గంటల లోపు కేవలం 1 నామినేషన్ మాత్రమే రావడం జరిగిందన్నారు..సంబంధిత నామినేషన్



ను స్క్రూటినీ చేసి వాలిడ్ నామినేషన్ గా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు..పోటీ ఏమి లేనందున జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా మదరా?న్ ఇలియాజ్ ఖాన్ ను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందన్నారు.అనంతరం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మదరా?న్ ఇలియాజ్ ఖాన్ కి డిక్లరేషన్ ఫామ్ అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు చేద్దామంటే సొంత పార్టీ వారే

# పనులను అడ్డుకుంటున్నారు

**టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబాబాద్ మార్చి 27 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నిధుల




నుంచి మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు గాను రెండు సిసి రోడ్ల నిర్మాణం కొరకు అవకాశం ఇచ్చి ఆదుకుంటానని మహబూబాబాద్ ఎంపీ మాట ఇచ్చారు.కార్యకర్తలకు సీసి రోడ్లకు సంబంధిత అధికారుల చేత ఎస్టిమేషన్ సిద్ధం చేసుకోమని పనులు మొదలు పెట్టె సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు నివేదిక తీసుకొన్నారని,ఎన్నికల కోడ్ నేపథ్యం లో పనులకు ఆటంకం కలిగిందని,కొంతమంది మండలంలోని కాంగ్రెస్ నాయకులమని చెప్పుకుంటూ తిరిగే సొంత పార్టీ నాయకులే కాకతీయ నగర్ కాలనీ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని,బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆరోపించారు.సొంత పార్టీ వారే తమపై కక్షగట్టి అధికారులను భయభ్రాంతులకు గురిచేసి అభివృద్ధి పనులు కాకుండా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకొని కాలనీ వాసుల అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.కాకతీయ నగర్ సి సి రోడ్డు పనులు తొందరలోనే పూర్తి చేస్తామని,ఎవరు అధైర్య పడవద్దని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా

**ఎమ్మెల్యే బండారు**

**కొత్తపేట మార్చి 27 సూర్య న్యూస్:** గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం



వాడపాలెం కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అన్నారు.

# ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం

**ఆదోని మార్చి (రూరల్) 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలో లలిత కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో పౌరాణిక సాంఘిక నాటకాలను ప్రదర్శించి నా





రంగస్థలం కళాకారులను ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జీనల్లారెడ్డి మరియు సంస్థ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది ముఖ్యంగా దాదాపు 50 సంవత్సరాలుగా కర్నూలు జిల్లా లోని అనేక ప్రాంతాలలో అనేకమంది కళాకారులను రంగస్థలం గొప్ప నటులుగా యాక్టర్లుగా తీర్చిదిద్దిన ఎమ్మిగనూరు డివిజన్ ఎర్రకోట మహేశ్వరయ్య గారిని సంగీత శేఖర అభివృద్ధితో సత్కరించడం జరిగింది . అదేవిధంగా దాదాపు 15 సంవత్సరాలుగా ప్రముఖర్ మినిస్ట్రీ అయ్యన్న ఆచారి గురువు దగ్గర సేవలు చేసి వారితో సంగీతాన్ని అభ్యసించి క్రమశిక్షణతో కలిగి ఉండి కర్ణాటక సంగీతంలోని ఎన్నో స్వరములను శాస్త్రీయబద్ధంగా వాయిస్తున్న సంగీత కళాకారుడు చిన్న హరివనం వెంకటేష్ గారిని కూడా సంగీత కళాసుధ అన్న బిరుదు తో సత్కరించడం జరిగింది . అదేవిధంగా కుప్పగల్లు ఉరుకుందప్ప గారు కూడా దాదాపు 40 సంవత్సరాలుగా హార్మోనియం కార్నర్లలో అభ్యసించి అనేక రంగస్థలం నాటకాలకు వాయించి భజన కార్యక్రమాలు వివిధ దేవాలయాల్లో చేస్తూ సమాజ సేవ చేస్తున్న ఉరుకుందప్ప గారిని కూడా సంగీత కళానిధితో సత్కరించడం జరిగింది . అదేవిధంగా రుద్రాక్షల మహేష్ గారు కూడా దాదాపు 30 సంవత్సరాలుగా 200 పైగా నాటకాలను వేయించిన హార్మోనిస్టుగా పేరుపొందిన మహేష్ గారిని కూడా సంగీత కళారత్న బిల్లుతో సత్కరించడం జరిగింది మరియు మొలగవల్లి రవికుమార్ ములుగుందం చిట్టిబాబు చిగురు లక్ష్మన్న యాదవ్ తంగడూరు దస్తగిరి మొదలైన రంగస్థలం కళాకారులు కూడా సత్కరించడం జరిగింది లలిత కళాశాల సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లా రెడ్డి గారిని కూడా ఇతర సంస్థల వారు లలిత కళానిధి బిరుదుతో సత్కరించారు నల్లారెడ్డి మాట్లాడుతూ రచయితలు సమాజంలోని నైతిక విలువలు పెంపొందించడం కోసం సామాజిక స్పృహ కలిగించడం కోసము పౌరాణిక సాంఘిక నాటకాలను రచిస్తే ఆ నాటకాల్లో నీతివృత్తాన్ని కథ వస్తువుగా తీసుకొని హార్మోనిస్టులు తమ శిష్యులకు నేర్పించి రంగస్థలం కళాకారులుగా తీర్చిదిద్ది సామాన్య సభ కలిగిస్తూ నైతికలను పెంపొందించడం ఎంతో గర్వకారణం అని ఇలాంటి కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఆర్థికంగా ఆదుకోవాలని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించాలని ఉద్యోగ అవకాశాలు కలిగించాలని ఐడెంటి కార్డు ఇవ్వాలని ప్రతి నాటకానికి లక్ష రూపాయల పైగా ఖర్చు వస్తుందని ప్రభుత్వం వారు రాష్ట్రాలలోని ఆయా తిరుణాల్లో జాతర్లు , ఉరుసుల సందర్భాలలో నాటకాలు వేయించు సందర్భంలో కృష్ణ ఆర్టీసీ లక్ష్మన్న తగల నరసింహులు నటరాజ్ స్వామి మొదలైన వారందరూ పాల్గొన్నారు కళాకారులను అభినందించారు రంగస్థల కళాకారుని సువాసన కూడా సత్యం జరిగింది కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించాలని కళాపోషకులు కూడా సహకారం అందించాలని వారు కోరారు.

### రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన...

# 38 వార్డు ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు

**ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్**








**నంద్యాల మార్చి 27 సూర్య న్యూస్ :** నంద్యాల స్థానిక 38 వార్డ్ వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు స్వగృహం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సతీమణి, ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్ మాతృమూర్తి షహనాజ్ జ్ఞాపకార్థంగా మరియు రంజాన్ పండుగ సందర్భంగా పేద వితంతు ముస్లిం మహిళలకు నిత్యావసర సరుకులు (రంజాన్ తోఫా) మరియు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మా మాతృమూర్తి జ్ఞాపకార్థంగా ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడుని అభినందించారు.అంతేకాక వార్డు నందు రోడ్లు, డ్రైనేజి, వంటి పనులు తెలుగుదేశం ప్రభుత్వం లోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు అంతేకాక వార్డు నందు ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలన్న పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాడు అనంతరం తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా లను స్థానిక పేద ముస్లిం మహిళలకు ముఖ్య అతిధుల సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, ఖలీల్ ,మున్నా, జోసెఫ్, శ్రీకాంత్ నాయుడు, గోవింద నాయుడు, మహేష్ బాబు, నందం బాబురావు, ముర్తుజావలి , మరాఠీ సూరి, డాక్టర్ కరిముల్ల, షక్షావలి, ప్రసాద్ రెడ్డి, దిలీప్, జాఫర్, ఉమాకాంతయ్య, సురేంద్ర గౌడ్, నారాయణ, ఇమామ్ హుస్సేన్, హుజార్ భాష, ఖాజా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ హుండీ
# ముప్పైఆరులక్షలు

**చౌడేపల్లి మార్చి 27సూర్య న్యూస్:** మండలం లో దిగువపల్లి గ్రామములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ






దేవస్థానము నందు గురువారము జరిగిన హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఆదాయం 31 రోజులకు గాను నగదు రూపంలో ముప్పై ఆరులక్షల పద్దెనిమిది వేల ఆరువందల డెబ్బై రూపాయలు, బంగారు 15 గ్రాములు, వెండి 420 గ్రాములు, ఫారెన్ కరెన్సీ - బాంగ్లాదేశ్ ఇరవై టాకా -ఒక నోటు థాయిల్యాండ్ వంద బహాట్- ఒకనోటు మరియు శ్రీ రణభేరి గంగమ్మ దేవస్థానము ఆదాయం పద్దెనిమిది వేలానూటయాబై నాలుగు రూపాయలు వచ్చినవని, సదరు లెక్కింపునకు దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి జె.ఏకాంబరం, పలమనేరు మరియు పుంగనూరు గ్రూపు దేవస్థానముల కార్యనిర్వహణాధికారి (గ్రేడ్ %-××%) కమలాకర్, చౌడేపల్లి పోలీస్ సిబ్బంది, ఇండియన్ బ్యాంక్,పుంగనూరు వారు మరియు దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. మరియు గత సంవత్సరము అనగా 01-04-2023 నుండి 31-03-2024 వరకు హుండీ లెక్కింపు నందు నాలుగు కోట్ల ఎనబై ఒకలక్ష యాబైఐదువేలా రెండువందలా నలబై ఏడురూపాయలు ఆదాయము సమకూరినది. ఈ సంవత్సరము అనగా 01-04-2024 నుండి 31-03-2025 వరకు హుండీ లెక్కింపు నందు ఐదుకోట్ల యాబై రెండు లక్షల యనబై వేల రెండు వందల ఏడురూపాఆయలు ఆదాయము సమకూరినదని, గత సంవత్సరము కంటే ఈ సవత్సరము హుండీ లెక్కింపు నందు డెబ్బై ఒకలక్ష ఇరవై నాలుగు వేలా తొమ్మిది వందలా అరవై రూపాయలు అదనముగా సమకూరినదని ఉపకమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం తెలియజేశారు.

## అంగ వైకల్యం నివారణ అవగాహన కోసం
# ప్రపంచ యాత్ర

**కర్నూలు మార్చి 27సూర్య న్యూస్ :** కర్నాటక రాష్ట్రం రామనగర జిల్లా హారోహళ్లి తాలూకా (బెంగళూరు కు దగ్గర) లో నివసిస్తున్న శ్రీ బి.వి.నారాయణ, 64 సంవత్సరాలు






వయస్సు గల ఇతను శారీరకంగా వికలాంగుడు,54 సంవత్సరాల వయస్సు లో ఉన్న సమయం లో కొంతమంది యువకులు రాత్రి మోటార్ సైకిల్ తో ఆయనను తగలడం వల్ల మోకాలు విరిగి ఇతను వికలాంగుడు అయ్యాడు. ఇతను రెండు చక్రాల మోటార్ సైకిల్ ను నాలుగు చక్రాల బండిగా తయారు చేసుకున్న వికలాంగుల మోటార్‌బైక్ లో ప్రయాణిస్తున్నారు, శారీరకంగా వికలాంగులను ప్రోత్స హించడానికి, ప్రజలలో అవగాహన కల్పించడానికి , శాంతి మరియు సోదరభావాన్ని ప్రోత్సహించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇతను ఈ వికలాంగుల వాహనంలో ఇపుడు మొదట ఢిల్లీ చేరుకుని భారత ప్రభుత్వంచే అనుమతి పొంది అక్కడ నుండి 20 దేశాల పర్యటన చేయాలని యోచిస్తున్నారు.గతంలో సైకిల్ పై భారత శాంతి యాత్ర మరియు ప్రపంచ పర్యటన చేసి ఉన్నారు.1979-80 లో సైకిల్ పై 59 దేశాలు 96,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు, 2008లో మోటార్ బైక్ పై భారతదేశం చుట్టూ తిరిగి వచ్చారు మరియు 2014 లో హ్యాండిక్యాప్ బైక్ లో ఇదే మార్గంలో 30 దేశాలను 30,000 మైళ్ళ దూరం ప్రయాణించారు.అంగ వైకల్యం నివారణ కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రపంచ యాత్ర చేస్తూ బెంగళూరు నుండి ఢిల్లీ వెళ్ళు సమయంలో కర్నూలు కలెక్టరేట్ సందర్శించిన బి. వి. నారాయణ తన యాత్ర విశేషాలు మీడియాకు తెలియజేసుకున్నారు.

## ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు
# వెంటనే చేపట్టాలి

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**

**కృష్ణా తూర్పు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. ఆంజనేయప్రసాద్ ను**

**కలిసిన సాగునీటి సంఘాల సారధులు**

**విజయవాడ మార్చి 27 సూర్య న్యూస్** కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని కృష్ణా తూర్పు డివిజన్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ ఇటీవల బాధ్యతలు చేపట్టటం జరిగింది.





ఈరోజు సాయంత్రం విజయవాడ జల వనరుల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. ఆంజనేయప్రసాద్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేశారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్నగూడెం లోని సాగునీటి సంఘాల సమాఖ్య క్యాంపు కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ సమావేశమై ఏలూరు కాలువ పరిధిలో ఆయకట్టుదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏలూరు కాలువ పరిధిలోని గుర్రపుడెక్కను ఈ వేసవి కాలంలోనే తొలగించాలని, ఎనికేపాడు దగ్గర బుడమేరు అండర్ టన్నెలు వెడల్పుచేసి అధిక వర్షాల సమయంలో ఏలూరు కాలువ కట్టలు తెగకుండా బలోపేతం చేయాలని, కాలువ నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పూర్తి డిశ్చార్జి కెపాసిటీతో పెంచాలని, అట్లాగే చివరి ప్రాంతంలో వున్న పెరికీడు-1, పెరికీడు- 2 డ్రైన్లను పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఆయకట్టు పరిధిలోని నాన్- నోటిఫైడ్ డ్రైన్ లు కూడా ఉపాధి హామీ పథకం క్రింద పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన దీనిపై స్పందిస్తూ ఈ విషయాన్ని జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆయకట్టుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో మొదలైన ఉగాది మహోత్సవాలు

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 27 సూర్య న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు ఉగాది









మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. యాగశాలలో ప్రారంభం అంకురార్పణ పూజల అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్రల నుండి వచ్చిన భక్తులు మనోభావాల దృష్ట్యా గత ఘటనలు పునరావృతం కాకుండా అందరి సమిష్టి కృషితో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. జగద్గురు పీఠాధిపతి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఈవో తెలిపారు. అలాగే శ్రీశైలంనకు రోజురోజుకు కన్నడ భక్తులతో కళకళ లాడుతున్నదని,కాలినడక మార్గంలో వచ్చు భక్తుల సంఖ్య అధికమవుతుందన్నారు. కాలినడకన భక్తులు నాగులూటి, దామర్లకుంట, పెద్ద చెరువు, భీముని కొలను, కైలాస ద్వారము మొదలగు ప్రాంతాల్లో భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కన్నడ స్వచ్ఛంద సేవా సంస్థలు, మరి కొంతమంది తెలుగువారు ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహారము, ఉచిత అన్నదానము, ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్నారని అన్నారు. ఎండ తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని దేవస్థానం వారు ఏర్పాటుచేసిన చలువ పందిర్లను భక్తులు ఉపయోగించుకోవాలని అన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల, స్నానాలు ఆచరించే కొళాయిలను వాడుకోవాలని సూచించారు. శ్రీశైలం చేరుకున్నామన్న ఆనందంలో భక్తులు వీధులలో రంగులు చల్లుకుంటూ ఆనందహేళల్లో మునిగి తేలుతున్నారని తెలిపారు. క్యూలైన్లు, కంపార్ట్మెంట్లు పలు కౌంటర్ల దగ్గర భక్తులు తొక్కిసలాట జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిసి కమాండింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలీసు వ్యవస్థ నిఘాను పటిష్టం చేసి పగడ్బందీగా విధులలో నిమగ్నమయ్యారని అన్నారు. అలాగే కన్నడ భక్తులను వినోదపరచేందుకు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు కన్నడ భాషలో ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు.

## ఆధునిక సాంకేతికత సాయంతో
# నేర నియంత్రణ సులభతరం

**రాష్ట్ర హెూమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత**

**జగ్గయ్యపేట మార్చి27 సూర్య న్యూస్ :** ఆధునిక సాంకేతికత సాయంతో నేర నియంత్రణ ,నేరశోధన సులభతరం,వేగవంతం అయ్యాయని రాష్ట్ర హెూమ్ శాఖామంత్రి వంగలపూడి





అనిత అన్నారు. గురువారం జగ్గయ్య పేట ప్రాంతంలో సీసీ కెమెరాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో నేరాల తీరు తెన్నులు కూడా మారిపోయాయని, వాటి నియంత్రణలో టెక్నాలజీ ఉపయోగం ఎంతో అవసరం, ఉప యోగకరమని అన్నారు.ఇటీవల నేర నియంత్రణలో డ్రోన్లు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు. 500 కు పైగా సీసీ కెమెరాలు జగ్గయ్య పేట నియోజకవర్గంలో ఏర్పాటు చేయ డం ఎంతో సంతోష దాయకమని,ఇది రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.ఆడబిడ్డల రక్షణ కోసం శక్తి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని దీన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.హెల్మెట్ ను ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా వాడాలని,ప్రజలు,ప్రజాప్రతినిధులు పోలీసు వారికి ఈ విషయంలో సహకరించాలని మంత్రి అన్నారు.ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)మాట్లాడుతూ అన్నారు.నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటులో జగ్గయ్యపేట రాష్ట్రంలోనే ముందుండడం సంతోష దాయకమని అన్నారు.జగ్గయ్యపేట పట్టణం, కోదాడ రోడ్ లో ఉన్న బి కన్వెన్షన్ హాల్లో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా, సిపి రాజశేఖర్ బాబు,ట్రైనీ ఎస్పీ మనీషా,నందిగామ ఏసీపీ తిలక్ ,జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు,జగ్గయ్యపేట,చిల్లకల్లు,పెనుగంచిప్రోలు,వత్సవాయి ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ కెమెరాలు అందజేసిన దాతలను మంత్రి సన్మానించారు.

## ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్లు,
# ఫీజుల దోపిడిని అరికట్టాలి

**అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓ ను సస్పెండ్ చేయాలి**

**ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకులను దుర్భాషలాడం సిగ్గుచేటు**

**ఆర్ఐఓ ను తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం: ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**

**దేవనకొండ మార్చి 27సూర్య న్యూస్ :** అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, కర్నూలు ఆర్ఐఓ గురువయ్య శెట్టిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్





మండల అధ్యక్ష కార్యదర్శులు మధు,భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగురంగుల కరపత్రాలు, భారీ హెూర్డింగ్ లు పెట్టి ప్రచారాలు,ప్రసారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని, అడ్మిషన్ ముందు ఒక ఫీజు, అడ్మిషన్ తర్వాత ఇంకొక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటినీ అరికట్టాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారి, ఆర్ఐఓ నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరిస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి, వాటి వైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉందని అన్నారు. గురువయ్య శెట్టి ఆర్ఐఓ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు స్పందించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓ ను సస్పెండ్ చేసి, ఆయన అవినీతి అక్రమాలపై సిబిఐ,సిఐడి లతో విచారణ జరిపించి, ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని, ఫీజుల దోపిడీని నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి సురేంద్ర, నాయకులు భరత్, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూడులక్షల విలువ గల ఆరు పరికరాలు ఉచితం

**చౌడేపల్లి మార్చి 27 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హిందుస్తాన్ కోకాకోలా బెవరేజస్ శ్రీకాళహస్తి కంపెనీ వారు సుమారు



మూడులక్షల విలువ చేసేటటు వంటి ఆరు పరికరాలు ఉచితంగా అందించారు. వాటిలో ఎయిర్ కండీషినర్, మానిటర్, మందుల ట్రాలీ,ఓ.టి హెడ్ ల్యాంప్, ఆటోక్లేవ్ మిషన్, హైడ్రాలిక్ ఓ.టి.టేబుల్ వంటి పరికరాలను ఆ సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు వినయ్ శ్రీనివాస్, జెరుషాలు డాక్టర్ పవన్ కుమార్ కు అందించడం జరిగింది. అంతే కాకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో పని చేస్తున్నటువంటి సిబ్బందికి, పేషెంట్లకు టాయిలెట్లు నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది సదరు కంపెనీవారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మంటల్లో నేల మట్టమైన సాయి తిరుమల కోల్డ్ స్టోరేజ్

**మేనేజింగ్ పార్టనర్ రావూరి శ్రీనివాసరావుపై కేసు నమోదు**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి27 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో సాయి తిరుమల కోల్డ్ స్టోరేజ్ దగ్ధమైన సంఘటనకు సంబంధించి తహసిల్దార్ మనోహర్ ఫిర్యాదుపై జగ్గయ్యపేట




ఎస్సై జి రాజు కేసు నమోదు చేశారు. మంగళవారం తెల్లవారు జామున జగ్గయ్యపేట ఫైర్ ఆఫీసర్ నుంచి కోల్డ్ స్టోరేజ్ లో అగ్ని ప్రమాదం జరిగిందని వచ్చిన సమాచారం మేరకు ఈ సంఘటనలో 35వేల బస్తాలు మిర్చి, కొన్ని బస్తాలు అపరాలు కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచినట్లు, వాటి విలువ 10 కోట్ల రూపాయలు ఉంటుందని తహసీల్దారు ఫిర్యాదులో పేర్కొన్నారు.అగ్ని ప్రమాదంగా నమోదు చేసి యజమాని రావూరి శ్రీనివాసరావుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఉచిత కుట్టు మిషన్ పథకం సద్వినియోగం చేసుకోండి

**మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్**

**హిందూపురం మార్చి 27సూర్య న్యూస్:** స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు బిసీ కార్పోరేషన్ ద్వారా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సు కు విచ్చేసిన చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు. మాట్లాడుతూ హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్ లను పంపిణీ చేయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారన్నారు ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తో ప్రత్యేకంగా మాట్లాడి పురం మహిళలకు లబ్ధి చేకూర్చరన్నారు. ఈ శిక్షణలో భాగంగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి, బీసీ లు ఈ బీసీలు చెందినవారు వార్డు సచివాలయం నందు కావలసిన ధ్రువీకరణ పత్రములతో నమోదు చేసుకొని, 90 రోజులలో ఇచ్చే ఉచిత శిక్షణ పొందుతూ 75 శ్వతం హాజరు తగ్గకుండా వుంటే ఉచిత కుట్టు మిషన్ ను మరియు సర్టిఫికెట్





ను ఎంఎల్ఏ చేతుల మీదుగా పంపిణీ చేయబడు తుందన్నారు. ఈ శిక్షణ ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరియు ఉపాధి కల్పనా జరిగి కుటుంబ ఆదాయం, మహిలలో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని తెలియజేసినారు. అనంతరం ఇటీవల మెప్మా గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సర్టిఫికెట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల ట్రైనింగ్ భాగస్వామి రవి నాయక్,మరియు బి సి కార్పొరేషన్ కో ఆర్డినేటర్ పావన, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మున్సిపల్ కౌన్సిలర్లు అంజలి రెడ్డి,రహమత్ బి, నాగమణి, దుర్గా మంజుల,టిఎంసి గంగులయ్య, పట్టణ సమాఖ్య విజయలక్ష్మి,అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, నాయకురాలు చెన్నమ్మ, అరుణమ్మ, నాగమణి, తదితరులతోపాటు సి ఓ లు,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రామ్ చరణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న
# జనసేన నేత ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి27 సూర్య న్యూస్ :** తిరువూరు పట్టణం ఆర్య వైశ్య కల్యాణ మండపంలో అఖిల భారత , చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవికి




అత్యంత సన్నిహితులు వేమూరి చంటి నేతృత్వంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, తిరువూరు శాసన సభ్యులు కొలికపుడి శ్రీనివాసరావు హాజరయ్యారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసిన, అనంతరం మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు, మెగా అభిమానులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మెగా కాంపౌండ్ నుండి వచ్చిన హీరోల జన్మదిన వేడుకల సందర్భంగా వేమూరి చంటి సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడంపై హర్షం వ్యక్తంచేశారు.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు వారి జన్మదినం ఒక పండుగల జరుపుకోవడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదానశిబిరాలునిర్వహించడంమంచిపరిణామమని అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువత నిర్వాహకులు కృష్ణ ప్రసాద్, శ్యాం ప్రసాద్,జనసేన పార్టీ ఇంచార్జ్ చలమల శెట్టి రమేష్ డా. తాళ్లూరి రామకోటేశ్వరరావు,డా తాళ్లూరి రామారావు,విజయవాడ జనసేన నాయకులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ,,బిజెపి నాయకులు నంబూరి శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, రామ్ ప్రసాద్, న్యాయవాది లింగినేని సుధాకర్, రవీంద్ర,గాదెగుడెం సర్పంచ్ చెన్న శ్రీనివాస్, వెల్ ఫిట్ సత్యనారాయణ,నల్లూరిశ్రీనివాసరావు,జొన్నాడ రంగారావు,రామకోటేశ్వరరావు అడపా శ్రీను, వెంకట కృష్ణ,,తోట రామకృష్ణ,పల్లెలపాటి రవి, రంగా నాగేంద్ర బాబు,సత్యనారాయణ,, గుదే అన్వేష్, గోపిశెట్టి తులసి ప్రసాద్, మెగా అభిమానులు, స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు... న్యాయం చేయండి

**అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయపరమైన స్కిల్ మాట్రిక్స్ అమలుపరచండి**

**యాజమాన్యం తలుచుకుంటే కార్మికుల భవిష్యత్తును మెరుగుపరుస్తుంది**

**కార్మికుల శ్రమను గుర్తిస్తే దానికి తగిన ప్రతిఫలాన్ని చూపిస్తారు**

**బూర్గంపాడు మార్చి 27 సూర్య న్యూస్:** మండల పరిధి సారపాక గ్రామం లోగల ఐటీసీ పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు



తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, ల ఆధ్వర్యంలో ఐటిసి హెచ్ ఆర్ మేనేజర్ చాంద్ పాషా కి మెమోరాండం అందజేయడం అందజేశారు. ఇటీవల కాలంలో స్కిల్ మ్యాట్రిక్స్ అమలుపరిచారు. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని చాలామంది అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్ష ల మారిందని సింగమనేని ప్రసాద్ వాపోయారు. యాజమాన్యం రాజు లాంటిది అలాంటి యాజమాన్యం తలుచుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయగలరని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో అమలైన స్కిల్ మాట్రిక్స్ లో అర్హులైన చాలామంది కార్మికుల పేర్లు లేకపోవడంతో వారి శ్రమకి తగిన ఫలితం అందట్లేదని కన్నీరు మున్నీరు అవుతున్నారు అని ఆయన వాపోయారు. ప్రొడక్షన్ వృద్ధి చేయడంలో కాంట్రాక్టు కార్మికులు అధిక శాతంలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన యాజమాన్యానికి మరొకసారి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్ అమలు చేస్తే వారు ఆనందంతో రెట్టింపు ఉత్సాహంగా పనిచేస్తూ కంపెనీ ప్రొడక్షన్ పెంచుతూ మరింత ఆదాయాన్ని చేకూర్చే విధంగా అడుగులు వేస్తారని ఆయన తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటిసి ముందుంటుందని వారి మంచి కోసం ఏం చేయడానికి అయినా వెనుకాడ పోమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కష్టం నుండి పుట్టినదని వారి శ్రమను యాజమాన్యం గుర్తించాలి లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి గౌరవ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారు తన్నేరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, స్వామి గౌడ్, ఎండి సాజిద్ కాంట్రాక్టు కార్మికుల ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జాయింట్ సెక్రటరీలు అనిల్ శర్మ, ఉపేందర్, గౌతమ్, నాగరాజు, తోకల నరేష్ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలతో అనర్థాలు

**:ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య**

**హిందూపురం మార్చి 27సూర్య న్యూస్** పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హిందూపురం ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య సూచించారు.



కేవలం విద్యాసంస్థలకు పంపి చేతులు దులుపుపోకుండా ఎప్పటి కప్పుడు వారి నడవ డికపై తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని ధనాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో లైంగిక వేధింపులు, వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. తహసిల్దార్ హసీనా సుల్తానా అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయమూర్తి రమణయ్య మాట్లాడుతూ, పిల్లల్లో సెల్ ఫోన్ వాడకం పెచ్చు పెరిగిపోయిందని, తద్వారా పిల్లలు మంచి కంటే చెడు విషయాలకే ఆకర్షితులవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆడపిల్లలకు మంచి, చెడు స్పర్శలపై తల్లులు ప్రత్యేక అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే సమాజంలో జరిగే వివిధ అంశాలపై చైతన్యం వస్తుందని తెలిపారు. కొత్త వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పనిచేసే ప్రాంతాల్లోనూ, విద్యాసంస్థల్లో ప్రతి ప్రాంతంలోనూ లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టాలన్న ఉద్దేశంతోనే ఉన్నత న్యాయస్థానాలు ప్రత్యేక చట్టాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే 18 ఏళ్ల లోపు పిల్లలపై లైంగిక దాడులు జరిగితే సంబంధిత విషయాలను గోప్యంగా ఉంచడంతోపాటు నిందితులను కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో న్యాయవిజ్ఞాన సదస్సులను నిర్వహించి చైతన్యం తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఎలాంటి తారతమ్యాలు ఉండవన్నారు. మహిళల కోసం అమలు చేస్తున్న చట్టాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో ఏఎస్ఐ వెంకటేశులు, న్యాయవాదులు సుదర్శన్, రవిచంద్ర, మురళి, ఈశ్వరప్ప, ఏపిఎం రామేశ్వర్ రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బంది శారద, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవం

**ఆదోని (రూరల్) మార్చి 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలో లలిత కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో పౌరాణిక సాంఘిక నాటకాలను ప్రదర్శించి నా రంగస్థలం కళాకారులను ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జీనల్లారెడ్డి మరియు సంస్థ కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది ముఖ్యంగా దాదాపు 50 సంవత్సరాలుగా కర్నూలు జిల్లా లోని అనేక ప్రాంతాలలో అనేకమంది కళాకారులను రంగస్థలం గొప్ప నటులుగా యాక్టర్లుగా తీర్చిదిద్దిన ఎమ్మిగనూరు డివిజన్ ఎర్రకోట మహేశ్వరయ్య గారిని సంగీత శేఖర అభివృద్ధితో సత్కరించడం జరిగింది . అదేవిధంగా దాదాపు 15 సంవత్సరాలుగా ప్రముఖర్ మినిస్ట్రీ అయ్యన్న ఆచారి గురువు దగ్గర సేవలు చేసి వారితో సంగీతాన్ని అభ్యసించి క్రమశిక్షణతో కలిగి ఉండి కర్ణాటక సంగీతంలోని ఎన్నో స్వరములను శాస్త్రీయబద్ధంగా వాయిస్తున్న సంగీత కళాకారుడు చిన్న హరివనం వెంకటేష్ గారిని కూడా సంగీత కళాసుధ అన్న బిరుదు తో సత్కరించడం జరిగింది . అదేవిధంగా కుప్పగల్లు ఉరుకుందప్ప గారు కూడా దాదాపు 40 సంవత్సరాలుగా హార్మోనియం కార్నర్లలో అభ్యసించి అనేక రంగస్థలం నాటకాలకు వాయించి భజన కార్యక్రమాలు వివిధ దేవాలయాల్లో చేస్తూ సమాజ సేవ చేస్తున్న ఉరుకుందప్ప గారిని కూడా సంగీత కళానిధితో సత్కరించడం



జరిగింది . అదేవిధంగా రుద్రాక్షల మహేష్ గారు కూడా దాదాపు 30 సంవత్సరాలుగా 200 పైగా నాటకాలను వేయించిన హార్మోనిస్టుగా పేరుపొందిన మహేష్ గారిని కూడా సంగీత కళారత్న బిల్లుతో సత్కరించడం జరిగింది మరియు మొలగవల్లి రవికుమార్ ములుగుందం చిట్టిబాబు చిగురు లక్ష్మన్న యాదవ్ తంగడూరు దస్తగిరి మొదలైన రంగస్థలం కళాకారులు కూడా సత్కరించడం జరిగింది లలిత కళాశాల సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లా రెడ్డి గారిని కూడా ఇతర సంస్థల వారు లలిత కళానిధి బిరుదుతో సత్కరించారు నల్లారెడ్డి మాట్లాడుతూ రచయితలు సమాజంలోని నైతిక విలువలు పెంపొందించడం కోసం సామాజిక స్పృహ కలిగించడం కోసము పౌరాణిక సాంఘిక నాటకాలను రచిస్తే ఆ నాటకాల్లో నీతివృత్తాన్ని కథ వస్తువుగా తీసుకొని హార్మోనిస్టులు తమ శిష్యులకు నేర్పించి రంగస్థలం కళాకారులుగా తీర్చిదిద్ది సామాన్య సభ కలిగిస్తూ నైతికలను పెంపొందించడం ఎంతో గర్వకారణం అని ఇలాంటి కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిం చాలని ఆర్థికంగా ఆదుకోవా లని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించాలని ఉద్యోగ అవకాశాలు కలిగించాలని ఐడెంటి కార్డు ఇవ్వాలని ప్రతి నాటకానికి లక్ష రూపాయల పైగా ఖర్చు వస్తుందని ప్రభుత్వం వారు రాష్ట్రాలలోని ఆయా తిరుణాల్లో జాతర్లు , ఉరుసుల సందర్భాలలో నాటకాలు వేయించు సందర్భంలో కృష్ణ ఆర్టీసీ లక్ష్మన్న తగల నరసింహులు నటరాజ్ స్వామి మొదలైన వారందరూ పాల్గొన్నారు కళాకారులను అభినం దించారు రంగస్థల కళాకారుని సువాసన కూడా సత్యం జరిగింది కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించాలని కళాపోషకులు కూడా సహకారం అందించాలని వారు కోరారు.

## ఢిల్లీ రాష్ట్ర పతి భవనం ప్రదర్శనలో సందర్భంగా...
# చిప్పల చంద్రశేఖర్‌కి సన్మానం

**ధర్మవరం మార్చి 27 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన చిప్పల చంద్రశేఖర్ 2001 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం వరకు ఆర్డిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్




సహకారంతో దివ్యాంగుల చేతి కళా కారులు ప్రోత్సహిస్తూ ఇటీవల కాలంలో ఢిల్లీలో భారత రాష్ట్రపతి భవనంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందర్శించడం జరిగింది భారతదేశంలో అతి తక్కువ మంది కేవలం 12 మందిలో ధర్మవరం పట్టణానికి చెందిన చిప్పల చంద్రశేఖర్ వెళ్లడం చాలా సంతోషకరమని రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ సభ్యులు ఉదయ్ కుమార్ ఈ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. మా మిత్రులు చిప్పల చంద్రశేఖరు భవిష్యత్తులో అనేకమైన ప్రదర్శనలో పాల్గొనాలని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఈ సందర్భంగా వారు అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతటి అవకాశము మాకు ఇవ్వడం రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు వారికి మరియు ఐడియా సంస్థ వారికి నాకు సహకారం అందిస్తున్న దాదాపు 200 మంది దివ్యాంగులు అక్క చెల్లెలు అందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉదయ్ కుమారు, నాగరాజు, రామంజి, మల్లీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి తలసేమియా శస్త్రచికిత్స కోసం రూ.10 లక్షలు
# మంజూరు చేయించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేసిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం మార్చి 27 సూర్య న్యూస్** పట్టణం లో సంజయ్ నగర్ కి చెందిన తలసేమియా సమస్యతో బాధపడుతున్న చిన్నారి శస్త్రచికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య



కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలోని సంజయ్ నగర్ కు చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి రాజేశ్వరి ల 2 సంవత్సరాల కుమారుడు విష్ణు తేజ గత ఒక సంవత్సరం నుండి తలసేమియా సమస్యతో బాధపడుతుండేవాడు. వైద్యుల సలహా మేరకు శస్త్రచికిత్స చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, తమ బాబు చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా వారుకోరారు.హైదరాబాదులోని అమెరికన్ ఆంకాలజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారి శస్త్రచికిత్స కోసం మంత్రి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రంతో పాటు మంత్రిగారి లేఖను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఎన్డీఏ కార్యాలయంలో ఆ చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయంతో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిందిగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ఆసుపత్రి వారిని కోరారని, ఆ చిన్నారి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలుకోవాల్సిందిగా మంత్రి,ఆకాంక్షిస్తున్నారని ఆయన తెలియజేశారు. తమ చిన్నారి ప్రాణాలను నిలబెట్టడం కోసం మంత్రివర్యులు సత్య కుమార్, చేసిన సహాయానికి ఆ చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బెట్టింగ్ మాఫియాని ఎట్టి పరిస్థితుల్లో
# ఉపేక్షించేది లేదు

**బెట్టింగ్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని వినతి**

**నెల్లూరు మార్చి 27 సూర్య న్యూస్** నెల్లూరు నగర డి.ఎస్.పి కార్యాలయంలో వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి జిల్లా



విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి నగర డి.ఎస్.పి సింధు ప్రియా కి వినతి పత్రం అందజేశారు..బెట్టింగ్ మాఫియా బారిన పడి ఎంతోమంది యువత పెడత్రోవ పడుతున్నారని.. డిఎస్పి కి వారు వివరించారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున, ఆశ్రిత్ రెడ్డి మాట్లాడుతూ..నెల్లూరులో రోజురోజుకు బెట్టింగ్ మాఫియా జోరుగా విస్తరిస్తుందన్నారు. ఎంతోమంది యువత ఈ బెట్టింగ్ మాఫియా వలలో చిక్కుకొని.. వారి జీవితాలను చిన్నభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ బెట్టింగ్ మాఫియా పై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి బెట్టింగ్ ను ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.బెట్టింగ్ మాఫియా ఆగడాలను అరికట్టే విధంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.మా నాయకులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బెటింగ్ మాఫియా ను అరికట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి స్థాయి లో సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ రంగస్థల దినోత్సవం

**సమాజాన్ని ప్రభావితం చేసేది నాటకరంగం: డా అడ్డాల సత్యనారాయణ**


**కాకినాడ బ్యూరో మార్చి 27సూర్య న్యూస్** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ రంగస్థల దినోత్సవం సంధర్భంగా ప్రముఖ రంగస్థల కళాకారుడు బొట్టా అనిల్ ని ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 27న జరుపుకుంటారు ఈ రోజు నాటక కళను, దాని అభ్యాసకులను మరియు సాంస్కృతిక మరియు మానవ వ్యక్తీకరణలో దాని పాత్రను గౌరవించడానికి అంకితం చేయబడింది అని అన్నారు. సామాజిక సమస్యలను పరిష్కరించడానికి మానవ హక్కులను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా సమాజాలను ప్రభావితం చేసే సంబంధిత అంశాలతో నిమగ్నమవ్వడానికి



రంగస్థలం యొక్క శక్తి గురించి అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఒక వేదికగా పనిచేస్తుందని అన్నారు.బొట్టా అనిల్ మాట్లాడుతూ నాటక రంగం సాంస్కృతిక మరియు భాషాపరమైన అడ్డంకులను అధిగమించే ప్రపంచ భాష అని ప్రపంచ నాటక దినోత్సవం నాటక రంగం వివిధ సంస్కృతుల మధ్య అవగాహనను సృష్టించగలదనే ఆలోచనను ప్రోత్సహిస్తుందని చివరికి ఇది గొప్ప సానుభూతి మరియు ఐక్యతకు దారితీస్తుందని అన్నారు.

## హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో....
# కల్చరల్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

**హిందూపురం మార్చి 27సూర్య న్యూస్:** స్థానిక పట్టణం పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన కల్చర్ సెంటర్ కు గురు వారం భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర వ్యవస్థాపక ఉపాధ్యక్షులు హరే రామ హరే కృష్ణ మూమెంట్ ఉపాధ్యక్షులు చలపతి ప్రభు స్థానిక ఇంచార్జి భక్త రుద్ర మునిసిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్ తెదేపా నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు విశ్రాంత డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉదయం హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు భూ వరాహ హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది అనంతరం దేవాలయ






నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేవాలయం ఒక ఆధ్యాత్మిక కేంద్రమే కాదు జ్ఞానం ప్రసాదించే కేంద్రంగా భవిష్యత్తులో రూపు దిద్దుకుంటున్నారు హిందూ పురంలో మొట్టమొదటిసారిగా హరే రామ్ హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో హరే కృష్ణ మందిర్ కల్చరర్ నిర్మాణానికి స్థలం అందించిన మున్సిపల్ శాఖ వారికి ఎమ్మెల్యే బాలకృష్ణకు హరే రామ హరే కృష్ణ మూమెంట్ వారు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు త్వరలో దేవాలయ నిర్మాణం భక్తుల సహకారంతో కొనసాగి స్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, వెంకట్ నాగేంద్ర, అంజలి రెడ్డి, నాగేంద్రమ్మ, దుర్గా మంజుల, నాగమణి, వాల్మీకి, కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు బేవనహల్లి ఆనంద్, పరిమళ, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, ప్రియా గంగాధర్, భాస్కర్, డైమండ్ బాబా, సుమోసిన,దుర్గా నవీన్,హరీష్, నాగేంద్ర, మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, ఆరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబాలకు ఉగాది, రంజాన్ పండుగ కిట్లను అందించిన

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి**







**నంద్యాల మార్చి 27 సూర్య న్యూస్ :** పట్టణంలో పేద కుటుంబాలకు మహిళలకు రంజాన్, ఉగాది,తోఫా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి నంద్యాలలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో చీరలు, రంజాన్ తోఫా కిట్లను వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పంపిణీ చేశారు.పట్టణం లోని రెండు వేల మంది పేద ముస్లిం కుటుంబాలకు చీరలు, రంజాన్ తోఫా కీట్లను ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ అధికారం ఉన్న లేక పోయినా ప్రతి సంవత్సరం ఆమీర్ భాష మహిళలకు చీరలు, రంజాన్ తోఫా కిట్లు మహిళలకు అందించడం అభినందనీయమని, అమీర్ కుటుంబాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు.హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే ప్రశ్నించాలనీ కోరారు.ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి , వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజనుల జాబితాలోకి వాల్మీకి,బోయలను చేర్చాలనే

# ప్రయత్నాన్ని వెంటనే ఆపాలి

**హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్ నాయక్**

**ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 27 సూర్య న్యూస్** అత్యంత వెనుకబడిన గిరిజన జాబితాలలోకి వాల్మీకి, బోయలను చేర్చాలని కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడుకి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు వినతి పత్రాన్ని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బి.మోహన్ నాయక్ కళ్యాణదుర్గం ఆర్డీవో ఈశ్వరమ్మ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయ కులస్తులు సామాజికంగా ఆర్థికంగా ఎంతో ముందు ఉన్నారని తెలిపారు. అత్యంత వెనుకబడిన గిరిజనులు తాండాలో నివసిస్తూ విద్యకు ఉద్యోగాలకు నోచుకోలేక, ఎంతో వెనుకబడి ఉన్నారని అటువంటి గిరిజనుల జాబితాలోకి బోయలను చేర్చాలని కూటమి నాయకుల ఆలోచనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎస్టీలు మరియు గిరిజనులు సరైన ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి జీవనాన్ని కొనసాగిస్తున్నారని, తండాల్లో కాలి గుడిసెలు మాత్రమే కనిపిస్తాయని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాల అయినప్పటికీ ఉద్యోగ ఉపాధి లేక గిరిజనులు వెనుకబడి ఉన్నారని, అటువంటి గిరిజనులు జాబితాలోకి బోయ వాల్మీకులను చేర్చాలననే ప్రయత్నాన్ని కూటమినేతలు వెంటనే నాయకుడు ఆపాలన్నారు. అలా ఆపలేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న గిరిజలంతా ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా

# రాయల ఈడిగ శక్తి క్యాలెండర్ ఆవిష్కరణ


**డోన్ మార్చి 27 సూర్య న్యూస్** రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస పత్రిక సంపాదకులు నాగ శేషన్న గౌడ్ ముఖ్య అతిధిగురువారం డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్



గౌడ్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు మాస పత్రిక వ్యవస్థాపక సంపాద కులు నాగ శేషన్న గౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా గౌడ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఏఈ నాగరాజు మాట్లాడుతూ నాగశేషన్న గౌడ్ గారు 40 సంవత్సరాల నుండి పేద వధూవరులకు ఉచిత వివాహములు పేద విద్యార్థులకు బీటెక్ ఎంబిబిఎస్ తదితర చదువుల కొరకు దాతల సహకారంతో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకరించి డాక్టర్లు ఇంజనీర్లుగా ఎంతోమందిని తయారు చేశారు తన జీవితమంతా గౌడ కులస్తుల కొరకు ఎనలేని సేవలను చేస్తూ గీతా కార్మికుల కొరకు హక్కుల పరిరక్షణపై రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు కొనసాగించారు గౌడ విద్యార్థులకు హాస్టల్ గీతా కార్మికులకు పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలపై జీవితమంతా నిస్వార్ధంగా సేవలు కొనసాగిస్తూ రాయల ఈ డిగ శ క్తివార్షిక క్యాలెండర్ ను డోన్ మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది తదానంతరం వేలాది క్యాలెండర్లను డోన్ పట్టణము గ్రామీణ ప్రాంతాలలోపంచమని ఆదేశాలు జారీ చేసి పోయారు ఎవరైనా క్యాలెండర్ కావలసినవారు 8520852058 సెల్ ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి తీసుకోవలసినదిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో గోవిందు గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈకేవైసీ గడువును పొడిగించాలి

**మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కోటకొండ భాషా**



**మహానంది మార్చి 27 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులను కుదించేందుకు ఈ నెలాఖరులోపు ఈకేవైసీ కచ్చితంగా చేయించాలని లబ్ధిదారులను ఇబ్బందులను గురిచేయడం తగదని మహానంది మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కోటకొండ భాషా పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో రేషన్ కార్డు దారులందరూ డీలర్ల వద్ద వేలిముద్రలతో ఈకేవైసీ ఈనెల లోపుచేయించాలని, ప్రభుత్వం ప్రకటన చేయటం వల్ల లబ్ధిదారులందరూ ఆందోళన చెందుతున్నారన్నారు.ఈకేవైసీ చేయించుకునేందుకు ప్రభుత్వం గడువును పొడిగించాలన్నారు. మార్చి నెల లోపు ఈ కేవైసీ చేయించకపోతే రేషన్ కార్డులు రద్దు అవుతాయని, దీంతో రేషన్, సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతామని పనులు వదులుకొని రేషన్ దుకాణాల చుట్టు ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు.రేషన్ డీలర్ వద్ద గాని, సచివాలయం వద్ద గాని ప్రజలు ఈకేవైసీ చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సందర్భంగా...

# ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు

**ట్రాఫిక్ పై ప్రత్యేక నిఘా కొరకు 03 డ్రోన్ కెమెరాల వినియోగం... ట్రాఫిక్ నియంత్రణకు 15 బ్లూ కోర్ట్స్ వాహనాలు 10 రక్షక్ వాహనాల ఏర్పాటు**

**సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన వాహనాల తొలగింపునకు టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు: జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్**

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 27 సూర్య న్యూస్** శ్రీశైలంలో ఉగాది మహోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శన నిమిత్తం శ్రీశైలంనకు వచ్చు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేయడం జరిగింది. శ్రీశైలం శిఖరం వద్ద నుండి వద్ద నుండి ముఖద్వారం, సాక్షి గణపతి, హటకేశ్వరం, రామయ్య టర్నింగ్ టోల్గేట్ మరియు శ్రీశైలం లోని పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా 15 బ్లూ కోర్ట్ వాహనాలను మరియు 10 రక్షక్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వాహనాలు నిరంతరం మూవింగ్ చేస్తూ ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎక్కడ ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం మరియు ఇతర అవాంఛనీయ సంఘటనలు





జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యమైన కూడళ్ల యందు పికెట్స్ లను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా సాంకేతిక కారణం వల్ల నిలిచిపోయి ట్రాఫిక్ అడ్డంగా ఉన్న వాహనాలను తొలగించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోయింగ్ వాహనం ద్వారా ఇతర ప్రాంతాలకు తొలగించడం జరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణకు సరిపడా సిబ్బందితో పాటు ఇద్దరు డిఎస్పీ లతోపాటు 12 మంది ఇన్స్పెక్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది.

### పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు...

# మెయిన్స్ పరీక్ష తేదీలు ప్రకటించాలి

**కాకినాడ బ్యూరో మార్చి 27సూర్య న్యూస్** కాకినాడ లో ఎర్రటి ఎండలో కదం తొక్కిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు సమస్య పరిష్కరించకపోతే ఛలో విజయవాడ నిర్వహిస్తాం



డివైఎఫ్ఐరాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రభుత్వం వెంటనే స్పందించి కోర్టు కేసులు క్లియర్ చేసి మొయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని లేని పక్షంలో ఛలో విజయవాడ కార్యక్ర మాన్ని



చేపడతామని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కాకినాడలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ముందుగా కాకినాడ నగరంలో బాలాజీ చెరువు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడు గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హాజరైయ్యారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని రెండేళ్లు సుదీర్ఘ పోరాటం తర్వాత ఫీజికల్ ఈవేంట్స్ నిర్వహించారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మొయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా నిరుద్యోగులకు ఒరిగింది ఎమి లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20వేలు దాక పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరి వాటి సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూం అద్దెలు కట్టలేక, పుస్తకాలు కోనలేక, భార్యను, కుటుంబాన్ని వదిలేసి చదువుకుంటుటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాగానే గోంతు ముగబోయిందిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మొయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పిడి ప్రసాద్, జిల్లా నాయకులు టి. రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతతో ఆటలు ఆడుతోందన్నారు. పది నెలలో ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ఇలాగే వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కి అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు పవన్, నాయుడు, వేణుగోపాల్, ప్రవీణ్, వినీత్, సురేష్, హరీష్ కుమార్, జగన్, రామారావు, కృష్ణ, జగన్నాథరావు, పూర్ణ, శ్యాంబాబు వందలాదిమంది పాల్గొన్నారు.

### మురళి గానం సింహాచలం

# ఈవో ఫిదా..!

**సింహాచలం దేవస్థానం ఈవోకు భారీ వాటాలు...?**

**రెవెన్యూ పట్టాలతో దేవస్థాన భూముల్లో నిర్మాణాలు..?**

**విశాఖపట్నం/ఆరిలోవ మార్చి 27 సూర్య న్యూస్** తూర్పు నియోజకవర్గం జోన్2 పరిధిలోగల 13వ వార్డు చిన్న గదిలి గ్రామంలో గల సింహాచలం దేవస్థానం భూమిలో సింహాచలం దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారుడు నుంచి సుమారుగా ఒక్కో నిర్మాణానికి 8 నుంచి 10 లక్షలు రూపాయల ప్యాకేజీ వసూలు చేస్తున్నారని దేవస్థానం క్రింది స్థాయి అధికారుల్లో గుసగుసలు వినిపించడం





గమనార్హంఈ నిర్మాణానికి దేవస్థానం ఈవో దగ్గరుండి పర్యవేసిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఈ నిర్మాణం చేస్తున్న ఒక మీడియా ప్రతినిధికి ఈఓ కి సత్సంబంధాలతోనే ఇదంతా కొనసాగుతుందని స్థానికులు వాదన ఈ నిర్మాణాలు పూర్తిగా సింహాచలం దేవస్థాన భూముల్లో ఉన్నాయి అయితే ప్రభుత్వ సర్వే నెంబరు 296గల పట్టాలతో ఇక్కడ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించి బిల్డర్ కం రిపోర్టర్ నిర్మించిన నిర్మాణంపై ఎవరికి కావాల్సిన ప్యాకేజీల వారు పుచ్చుకున్నారు. ఈవో ఈ నిర్మాణాలు కొనసాగడానికి లక్షల రూపాయలను దేవస్థానం జీవీఎంసీ అధికారులు పుచ్చుకున్నారనిస్పష్టంగాతేటతెల్లముఅవుతుందిగాడ్లను అటుపక్క వెళ్ళొద్దని గాడ్లకు ఆదేశాలు జారీ చేసిన ఈవో తప్పుడు పట్టా చూపించి నిర్మాణాలను చేపట్టారు ఈ పట్టాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిర్మిస్తున్న నిర్మాణాలు నిలిపివేయాలని సహకరించిన అధికారులపై నిఘా వర్గాలు ఏసీబీ అధికారులు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులు సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు కలెక్టర్ నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని లక్షల రూపాయలు ప్యాకేజీ రూపంలో తీసుకుంటున్న కొంతమంది అధికారులను అదుపు చేయవలసిన అవసరత కలెక్టర్ పై ఉందని అక్రమంగా సింహాచలం దేవస్థానంలో నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికలు జిల్లా కలెక్టర్ డిమాండ్ చేస్తున్నారు.

## మండలంలో పర్యటించిన హౌసింగ్ పీడీ శైలజ

**పామిడి మార్చి27 సూర్య న్యూస్** మండలంలో అంబేద్కర్ కాలనీ నందు హౌసింగ్ పీడీ శైలజా పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా ఎవరైతే హౌసింగ్ కట్టుకోకుండా (బేస్మెంట్ లెవెల్, లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్, లో ఆగిపోయి ఎలిజిబుల్ ఉన్న 95 మంది లబ్ధిదారులకు గవర్నమెంట్ అదనంగా ఎస్సీ ,బీసీలకు 50000 రూపాయలు, మరియు ఎస్టీ దారులకు 75000 రూపాయలు ఈరోజు




విడతల వారీగా ఖాతాకు జమ చేయడం జరిగింది. కావున పర్యటించి పెండింగ్ లో ఉన్న ఇంటి నిర్మాణాలను త్వరత పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు దిశా నిర్దేశం చేయడమైనది.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈమారుతీ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ భరత్ మరియు హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

### వీరాపురం రెవిన్యూ పరిధిలోని రైతులు...

# భూ రీసర్వేను సద్వినియోగం చేసుకోండి

**డిప్యూటీ తహసీల్దార్ జగన్నాధంమ్**

**చిలమత్తూరు మార్చి 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలో నీ వీరాపురం రెవిన్యూ పరిధిలో భూములు ఉన్న రైతులు భూ రీ సర్వే ను సద్వినియోగం చేసుకోవాలని వీరాపురం సచివాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశం లో మండల డిప్యూటీ తహసీల్దార్ జగన్నాధమ్ తెలిపారు, ఈ కార్యక్రమం లో అయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి రైతులు తమ భూముల్లో పంటలు పండించుకుని వ్యవసాయం చేసుకుంటు కుటుంబలను పోషించు కుంటున్నారని, అయితే కాలక్రమేణా వాటి సరిహద్దులు హద్దులు చూపించే రాళ్ళు మారి ఉండవచ్చని వీరి భూముల్లోకి వారు, వారు భూముల్లో కీ వీరు పోయి ఉండొచని ఆ లాంటి తప్పులు కోసం కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఫ్రీ సర్వే చేపట్టిందని ఎప్పుడో తెల్ల దొరల కాలంలో చేసిన భూ సర్వే మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో జరుపుతున్నారని,ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రీ సర్వే కీ



కావాల్సిన సదుపాయాలు చేకూర్చారని ఈ సర్వే వీరాపురం మరియు గాడ్ల దీన్నే.. గ్రామాలలో జరుపుతుందని వీరాపురంలో 4 టీమ్ లు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నా రు, రైతులు తమ భూములు కు చెందిన పసుపుస్తకాలుతో తమ పొలాల వద్ద ఉండి,హద్దులు చూపించుకోవాలని దాదాపు 3 నెలలు దాక రీ సర్వే ఇక్కడ జరుగుతుందన్నారు, ఏ వైన సమస్యలు వస్తే అధికారులు సమక్షంలో అక్కడే పొలాల వద్దే చుసుకొని అధికారులకు సహకరించాలని భూముల కొలిచే హద్దులు కోసం రైతులు వీఆర్వోల చుట్టూ సర్వేయర్ల చుట్టూ తిరగాల్సిన అవకాశం లేకుండా ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేకూరుస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ లక్ష్మి పతి రెడ్డి,రెవిన్యూ అధికారులు, ఆర్.ఐ. వి, ఆర్. ఓ లు, సర్వేయర్ లు, రైతులు, సచివాలయం సిబ్బంది,గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# నిత్యవసర సరుకులు వితరణ




ప్రొద్దుటూరు మార్చి 27 సూర్య న్యూస్: యదు వంశ వృక్షం కువైట్ వారి ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి ఆర్గనైజేషన్ లో కావేటి సుమ, ఆంజనేయులు ద్వితీయ పెళ్లిరోజు సందర్భంగా పేదవారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ ఇలా పెళ్లి రోజుజులకు పుట్టిన రోజులకు, వర్ధంతలకు పేదలకు నిత్యవసర సరుకులు గాని అన్నదాన కార్యక్రమాలు చేయడం గాని మంచిది అనితెలిపారు.

### కడప జడ్పీ చైర్మన్ ఎన్నిక లో కీలకంగా వ్యవహరించిన

## వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు

రైల్వే కోడూరు మార్చి 27 సూర్య న్యూస్: వైయస్సార్ కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి గత వారం రోజుల నుండి జరుగుతున్న రాజకీయ నాటకీయ




పరిణామాల్లో అధికార కూటమి నాయకులు వైఎస్ఆర్సిపి జడ్పిటిసి లకు ఎన్నో ప్రలోభాలకు, భయ భ్రాంతులకు, గురిచేసిన వారికి ధైర్యం చెబుతూ వారికీ దిశనిర్దేశం చేసి వారిని క్యాంపుకు తరలించడంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా, దగ్గర ఉండి చూసుకొని నేడు జిల్లా పరిషత్ చైర్మన్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి రామ్ గోవింద్ రెడ్డి కైవసం చేసుకోవడంలో కడప పార్లమెంట్ సభ్యులు వైస్ అవినాష్ రెడ్డి , కడప జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రవీంద్రనాథ్ రెడ్డి , అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గార్లతో కలిసి కీలక పాత్ర పోషించిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు వైస్ ఎంపీపీ రామి రెడ్డి, దుజా రెడ్డి, డిఆర్యుసిసి మెంబర్ భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

### ఇంటర్లో తెలుగుభాషను

## ఐచ్ఛికం చేయడం అనుచితం

ప్రొద్దుటూరు మార్చి 27 సూర్య న్యూస్: ఇంటర్మీడియట్లో తెలుగు సబ్జెక్టును ఐచ్ఛికం చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వ అనుచితచర్య అని కడప జిల్లా రచయితల



సంఘం ప్రధాన కార్యదర్శి,తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. గతంలో ద్వితీయ భాషగా చదువుకున్న విద్యార్థులు ఈ ఏడాదినుండి తెలుగుకు దూరం కావటమేనని అన్నారు. సాహిత్యం చదవడం వల్ల విద్యార్థులకు సంస్కారం అలవాడటంతో పాటు చక్కని విచక్షణ, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం అలవాడతాయని అన్నారు. తెలుగు భాష చదవటం వల్ల మన భాష గొప్పతనాన్ని తీయదనాన్ని తెలుసుకుంటారని తెలుగుదేశం లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా దురదృష్టకరమని అన్నారు.ఇతర రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక కేరళ ప్రభుత్వాలు వారి భాషలో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రోత్సాహాలు ఇస్తుంటే మనం విద్యార్థులకు తెలుగు కు దూరం చేయటం సరికాదని వారు భవిష్యత్తులో జయంతులు వర్ధంతిలకు తేడా తెలియకుండా తయారవుతారని ప్రభుత్వం తీసుకున్నఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి ఆయన విజ్ఞప్తి చేశారు.

## గాడివారిపల్లిలో చిన్నారిని ఆశీర్వదించిన ముక్కా వరలక్ష్మీ

రైల్వే కోడూరు మార్చి 27 సూర్య న్యూస్: ఓబులవారిపల్లి మండలం, గాడివారిపల్లి గ్రామ వాస్తవ్యులు కోటగుంట గంగయ్య, మహేష్ ఆహ్వానం మేరకు అంజూరు సునీల్, సిద్దేశ్వరి



కుమార్తె పురుడు కార్యక్రమానికి హాజరై, తల్లీబిడ్డలను ఆశీర్వదించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్, రైల్వే కొడూరు టీడీపీ పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ అనంతరం గ్రామంలో ని పలు సమస్యలు అడిగి తెలుసుకున్న ముక్కా వరలక్ష్మి ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పున్నాటి వాసుదేవరెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి మల్ రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





కృష్ణా బ్యూరో /మచిలీపట్నం మార్చి 27సూర్య న్యూస్ : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సాధారణ (త్రైమాసిక) తనిఖీల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌను తనిఖీ చేసి గోడౌను కు ఉన్న సీలును,అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ....తోఫా ను స్వీకరిస్తున్న మహిళలు





రుద్రవరం మార్చి 27 సూర్య న్యూస్ మండల కేంద్రంలోని ముస్లిం బీద మహిళలకు రంజాన్ తోఫాను అందించారు. గురువారం మండలం లోని కొండ మాయ పల్లె గ్రామానికి చెందిన చాంద భాష రాబోయే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం బీద 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం పేద కుటుంబాలను దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.

# ఉప సర్పంచ్‌లుగా ఎన్నికైన శాకీరా, సరస్వతిలకు సన్మానం

ఆలూరు (రూరల్) మార్చి 27 సూర్య న్యూస్: నియోజవర్గంలో మొలగవల్లి, వెలమకూరు పంచాయతీల్లో జరిగిన ఉప సర్పంచ్ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన శాకీర,ఉప్పర సరస్వతి లను గురువారం సాయంత్రం ఆలూరు టీడిపి కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. టీడిపి నేత గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ సహకారంతో రెండు పంచాయితీల్లో ఉపసర్పంచ్ లుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేందుకు కృషి చేసిన సర్పంచులు మోహన్ రాజ్,భాస్కర్ లను, స్థానిక టీడిపి కూటమి నాయకులను ఆయన అభినందించారు. సమిష్టిగా పార్టీ నాయకులు పనిచేయడం హర్షణీయమన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో టీడిపి కూటమి అభ్యర్థులు విజయ డంకా మోగిస్తుందన్నారు.




చంద్రబాబు సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంనాథ్ యాదవ్, మండల కన్వీనర్ అశోక్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నరసప్ప, కార్యదర్శి కొమ్ము రామంజినేయులు, నాయకులు అట్టేకల్ బాబు, మోక మల్లయ్య, రామాంజినేయులు, శ్రీకాంత్, జలంధర్, రాము యాదవ్, ఆంజనేయ, బంగి నెట్టెకల్, ఉసేన్, మేకల రంగనాథ్,అంజి నరసన్న ,సీతరాముడు, హనుమప్ప,వీరేష్ పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టంను

## నిర్వీర్యం చేస్తున్న అధికారులు

- ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలూకా ఉపాధ్యక్షులు బండారి నరసప్ప

ఆలూరు (రూరల్) మార్చి 27 సూర్య న్యూస్: సమాచార చట్టాన్ని అధికార్లు నిర్వీర్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలూకా ఉపాధ్యక్షులు బండారి నరసప్ప అన్నారు.



గురువారం ఆయన మాట్లాడుతూ హుళేబీడు గ్రామపంచాయతీ 25-01-2025 న తేదీన పౌర సమాచార అధికారి అయిన పంచాయతీ సెక్రటరీ కు సమాచారం కోరిన ఆయన నిర్లక్ష్యపు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. మొదటిగా అప్పిలేట్ అథారిటీ అధికారి అయినా ఆలూరు ఎంపీడీవో కు ఈ నెల 5 న సరైన సమాచారం ఇవ్వాలని కోరామన్నారు.హుళేబీడు గ్రామపంచాయతీ లో ప్రజల ధనాన్ని వృధా చేశారని ఆ విషయం పై సమాచార హక్కు ద్వారా వివరాలు అడిగితే ఎక్కడ బయట పడుతుం దో నని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. అధికార్లు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

### వాడపల్లి వెంకన్న ఆదాయం

## 1,23,25,672, కోట్లు







ఆత్రేయపురం మార్చి 27 సూర్య న్యూస్ : ఏడు వారాల వెంకన్న ఆలయ హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ తిరుమల తిరుపతి ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ హుండి లను గురువారం ప్రజా నాయకులు సమక్షంలో అధికారులు లెక్కించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం 31 రోజులకు 96,99,132, భక్తులు కానుకల రూపంలో హుండి లో వేశారు. అలాగే అన్నప్రసాద హుండి ఆదాయం 23,27,304, వచ్చిందని, విశ్వేశ్వర స్వామి ఆలయ హుండి 2,99,236, రూ ఆదాయం రాగ, మొత్తం1, కోటి23 లక్షల,25 వేల ,672 రూపాయలు ఆదాయం సమకూరింది అన్నారు. బంగారం 10 గ్రాములు, వెండి 1కేజీ 925 గ్రాములు వచ్చిందన్నారు. అలాగే 20 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయన్నారు. ఈ ఆలయ హుండి పర్యవేక్షణ దారులుగా, వాడపల్లి మాజీ చైర్మన్ కరుటూరు నరసింహారావు, వెంకటరాజు గబ్బర్ సింగ్, దేవదయ శాఖ అధికారి రాజమండ్రి టీవీఎస్ ఆర్ ప్రసాద్, గోపాలపురం గ్రూపు దేవాలయం ఈవో బి కిరణ్, ఆత్రేయపురం గ్రూపు దేవాలయం ఈవో, బి నరేంద్ర కుమార్, ఉప సర్పంచ్ పోచిరాజు బాబురావు, ఎస్సై ఎస్ రాము, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

### ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల అక్రమ అడ్మిషన్లు,

## ఫీజుల దోపిడి ని అరికట్టాలి

**అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓ ను సస్పెండ్ చేయాలి**
**ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన ఏఐఎస్ఎఫ్ నాయకులను దుర్భాషలాడం సిగ్గుచేటు**
**ఆర్ఐఓ దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు**
**ఆర్ఐఓ ను తొలగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం**
**ఇది ప్రజాస్వామ్యమా లేక పోలీస్ రాజ్యమా:ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్**

పెద్ద కడుబుర్ మార్చి 27 సూర్య న్యూస్ అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, కర్నూలు ఆర్ఐఓ గురువయ్య శెట్టిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. సోమన్న, ఎస్. షాబీర్ భాష డిమాండ్ చేశారు.









గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి,ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తు న్నారని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగురంగుల కరపత్రాలు, భారీ హోర్డింగ్ లు పెట్టి ప్రచారాలు,ప్రసారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని, అడ్మిషన్ ముందు ఒక ఫీజు, అడ్మిషన్ తర్వాత ఇంకొక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నిటినీ అరికట్టాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారి, ఆర్ఐఓ నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరిస్తూ, ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి, వాటి వైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉందని అన్నారు. గురువయ్య శెట్టి ఆర్ఐవో బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు స్పందించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్ఐఓ ను సస్పెండ్ చేసి, ఆయన అవినీతి అక్రమాలపై సిబిఐ,సిఐడి లతో విచారణ జరిపించి, ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలల ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని, ఫీజుల దోపిడీని నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.అనంతరం ఆర్ఐఓ గురువయ్య శెట్టి దిష్టిబొమ్మ దహనం చేస్తుండడంతో పోలీసులు అడ్డగించి, ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసి, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అక్రమ అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరు ఆర్ ఐ ఓ తొత్తుగా మారిన పోలీస్ యంత్రాంగం నశించాలని వారు అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్నటువంటి విద్యార్థి సంఘ నాయకులపై మీ పోలీసుల ప్రతాపం చూపించడం కాదు, జిల్లాలో కర్ణాటక మద్యం ఏరులై పారుతుంది, గుట్కా మరియు మట్కా, క్రికెట్ బెట్టింగ్స్ చేసేటి వాళ్ళపైన మీ ప్రతాపం చూపించండి అని అన్నారు .అనంతరం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, నగర అధ్యక్ష,కార్యదర్శులు అభి,అశోక్, గర్ల్స్ కన్వీనర్ అక్షర,నాయకులు :ముని,నాని,శ్రీను, వీరెష్, మోహన్, కుమార్, వరుణ్, సందీప్, రాము, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు నియోజకవర్గ ప్రజాసేవలో ఎమ్మెల్యే విరుపాక్షి

### ప్రజా సమస్యలపై స్పందించడంలో రాష్ట్రంలో మొదటి స్థానం

ఏపీ స్టేట్ బ్యూరో మార్చి 27 సూర్య న్యూస్ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసిని విరుపాక్షి ప్రజాసేవలో








ముందుంటు ప్రజలకు తోడుగా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం వారి పక్షాన నిలబడుతున్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి పనితీరు బేస్ అని, వైసిపి అధిష్టానంతో పాటు, వైసిపి పార్టీ ఇంటలిజెన్స్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి గెలుపొందినప్పటి నుండి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తిరుగుదు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి ప్రజా గళం వినిపిస్తున్నారు. ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేస్తూనే,అధికారం లేకపోయినప్పటికీ కూటమి ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలపై నిరసన తెలియజేస్తూ, నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి, అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నారు. దేవనకొండ మండలంలో యురేనియం తవ్వకాలు ప్రారంభించకుండా ప్రజలతో కలిసి కుటుంబ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేసి నిరసన తెలియజేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ నియోజకవర్గ ప్రజల్లో మరింత స్థానం సంపాదించుకున్నట్లు అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు. అదేవిధంగా తుంగభద్ర జలాశయంలో గేటు ధ్వంసమై నీరు వృధాగా ప్రవహిస్తుంటే, రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే స్పందించకపోయిన, వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి స్పందించి అక్కడ బోర్డు అధికారులతో, ఇక్కడ కూటమి ప్రభుత్వంతోనూ పోరాటం చేసి, తక్షణమే ప్రజలతో కలిసి నిరసన తెలియజేసి యధావిధిగా గేటును ఏర్పాటు చేయించేంతవరకు కృషి చేశారు. ఎమ్మెల్యే విరుపాక్షి ఏగ్రామానికి వెళ్లిన ఏ మండలానికి వెళ్లిన ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని ఊరు గ్రామ చివర నుండి డబ్బులు వాయిద్యాలతో బాణసంచా పేలుస్తూ, శాలువా పులదండలతో ఊరేగిస్తూ, జై విరుపాక్ష అన్న జై జై విరుపాక్ష అన్న అంటూ, అభిమానాన్ని తెలియజేస్తున్నారు.దీంతో ఎమ్మెల్యే విరుపాక్షి మరింత ఉత్సాహంతో కూటమి ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యేగా ఆలూరులో నే, కాక ఉమ్మడి జిల్లాల్లో తిరుగుతూ, సమస్య ఉందంటే ప్రజల పక్షాన,బాధితుల కు అండగా నిలబడి మనోధైర్యాన్ని నింపి, సమస్య పరిష్కరించే దిశలో విరుపాక్షి ఎమ్మెల్యే పనిచేస్తున్నాడని నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విరుపాక్షి పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ మరింత ప్రజల్లో కెళ్ళి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని సూచించినట్టు తెలిపారు.ఏ గ్రామంలో దేవాలయాలు నిర్మించాలన్న వీరుపాక్షిని సహాయము అడిగితే కాదనకుండా తనకు తోచిన సహాయం చేసి ప్రజలకు దగ్గర కావడమే కాకుండా ఆ భగవంతుడు దైవ దీవెనలు కూడా మెండగా పొందుతున్నట్లు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సూర్య



## వైకాపా నుండి తెదేపాలోకి...
# రామేశ్వరం వైస్ ప్రెసిడెంట్

**పెదపూడి మార్చి 27 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రామేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ గొల్ల వీర వెంకట సత్య నారాయణ మరియు కొంత మంది నాయకులు వైకాపా వీడి తెదేపా జెండా కప్పుకున్నారు అనపర్తి మండలం రామవరంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి తెలుగుదేశం కండువా కప్పి వీరిని ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి తమ గ్రామం అభివృద్ధి కోసం పార్టీ మారామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధినీ కొనియాడారు గ్రామ ఉపసర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్ వానపల్లి శివగంగ,మహాలక్ష్మి టెంపుల్ ఛైర్మన్ కోలా లోవ ప్రసాద్ తదితరులు చేరారు వీరి వెంట మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి వెంకటేశ్వరరావు మరియు రామేశ్వరం ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెదేపా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని
# ఘనంగా జరపాలి

**కార్యకర్తలకు తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ పిలుపు**

**హొళగుంద మార్చి 27 సూర్య న్యూస్:** ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త ఘనంగా జండా ఎగురవేసి జరుపుకోవాలని తెదేపా తాలూకా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ ఆదేశాల మేరకు తెదేపా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి చేసుకుని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, యువ నాయకులు మిక్కిలినేని శ్రీనివాసులు, తోక వెంకటేష్ ,బగోడిరాముడు, మైనార్టీ నాయకులు కె.ఆదాం,అబ్దుల్ సుభాన్, మోయిన్ ,జాకీర్, ఎల్లార్తి మల్లికార్జున, జనసేన అశోక్, చిన్న, బిజెపి నాయకులు ప్రసాద్,చిదానంద, గజ్జహల్లి సర్పంచ్ తనయుడు గిరిమల్ల, తదితర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**తుగ్గలి మార్చి 27 సూర్య న్యూస్** మండల పరిధిలోనే కడమకుంట్ల గ్రామంలో గురువారం రాత్రి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు,మాజీ సర్పంచ్ ఊటకంటి సునీత, ఊటకంటి అమర్నాథ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, ఎంపీటీసీ ఆవుల ఆదిలక్ష్మి ,వైసిపి నాయకులు రమేష్,రాజశేఖర్ లు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని అని అన్నారు.అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆయన కోరారు.అనంతరం ముస్లిం సోదరులతో అలింగణం చేసుకుని, హిందువులు ముస్లింలు బాయ్ బాయ్ అంటూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పెద్ద భాష,హజరత్ ,అల్లా బకాస్,చాంద్ భాషా,మా భాష ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల సమూల నియంత్రణపై
# ప్రత్యేక దృష్టి సారించండి

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**నంద్యాల మార్చి 27సూర్య న్యూస్ :** జిల్లాలో మాదకద్రవ్యాల సమూల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని...గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మెడికల్ దుకాణాల్లో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలకు బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపర్డెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాథ్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఉప సర్పంచ్ గా సుజాత ఏకగ్రీవం

## వెలమకూరు గ్రామంలో భారీ బందోబస్తు మధ్య ఉప సర్పంచ్ ఎన్నిక

**దేవనకొండ (రూరల్) మార్చి 28 సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెలమకూరు గ్రామంలో ఉప సర్పంచ్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా ముగిశాయి.ఇంచార్జ్ ఎంపీడీవో సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న, గ్రామ సర్పంచ్ భాస్కర్ సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించ బడ్డాయి.శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకోవచ్చన్న నేపథ్యంలో 33 మంది పోలీసులను మోహరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికల తీరు పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో 6వ వార్డు సభ్యురాలు యూ. సుజాత ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమెకు గ్రామ ప్రజలు మరియు నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు ఎన్నికల సమయంలో టిడిపి అభ్యర్థిని ఉప సర్పంచ్ గా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ మరియు టిడిపి నాయకులు దాసరి సుదర్శన్ కూరువ మునెప్ప తోలు సురేంద్ర మరియు గ్రామ ప్రజలు విజయవంతం గా కొనసాగించారు.





### మూడోవసారి జోనల్ అధ్యక్షులుగా యం. రాజుబాబు
# ఎన్నికకావడం అభినందనీయం

**ఉద్యోగ సంఘ నాయకుడుగా యం.రాజుబాబు చురుకైన పాత్ర పోషించారు**

**ఎన్‌జివో నేతలు కె.వి. శివారెడ్డి, ఎ. విద్యాసాగర్**

**విజయవాడ మార్చి 27 సూర్య న్యూస్** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన ఉద్యమాలు విజయవంతం చేయడంలోను ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను జిల్లా నుండి రాష్ట్ర సంఘ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో ఏపిఎన్‌జివో జిల్లా ఉపాధ్యక్షులు యం. రాజుబాబు కృషి చేసేవాడిని, రవాణాశాఖ ఉద్యోగుల సంఘానికి మూడవ సారి జోనల్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం అభినందనీయమని ఏపి ఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ అన్నారు. రవాణ శాఖ ఉద్యోగుల సంఘానికి జోనల్ అధ్యక్షులుగా మూడవ సారి ఎన్నికైన సందర్భంగా యం. రాజుబాబు గురువారం సాయంత్రంనాడు గాంధీనగర్‌లోని ఏపి ఎన్‌జివో హోమ్ నందు ఏపి ఎన్‌జివో రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి మాట్లాడుతూ రవాణాశాఖ ఉద్యోగుల సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తున్న యం. రాజుబాబు ఎన్‌జివో అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో కూడా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఏపిఎన్‌జివో రాష్ట్ర సంఘం చేపట్టిన అనేక కార్యక్రమాలలో జిల్లా సంఘంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజుబాబు చురుకైన పాత్ర పోషించారని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రవాణాశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఒప్పించి పరిష్కరించడంలో రాజుబాబు తనదైన శైలిలో పనిచేస్తారన్నారు. జోనల్ అధ్యక్షులుగా మూడవ సారి ఎన్నికకావడం అంటే మాటలు కావని ఉద్యోగులు రాజుబాబు పై ఉన్న నమ్మకమని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారి మన్ననలను పొందాడన్న దానికి మూడోవసారి జోనల్ అధ్యక్షులుగా రాజుబాబు ఎన్నికకావడమే నిదర్శనం అని ఆయన చెప్పారు. నూతనం జోన్2 అధ్యక్షులుగా ఎన్నికైన యం. రాజుబాబు మాట్లాడుతూ ఈనెల 23వ తారీఖున ఎన్నికల జరిగాయని చెప్పారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా ఎన్నికైన యం. రాజుబాబు, కార్యదర్శి కె.వి.వి. నాగమూరళి, కోశాధికారి కె.రామచంద్రరావు, సహాధ్యక్షులు డి.రామ్మూర్తి, ఉపాధ్యక్షులు వి. నాగశేఖర్, పి. వాసవి ప్రియాంక, సంయుక్త కార్యదర్శులు పి.దుర్గా ప్రసాద్, యం. సత్యానారాయణ, కార్యనిర్వహక కార్యదర్శి బి. మధుసుధనరావులు ఎన్నికైనారని చెప్పారు. జోన్2 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరెంత కృషి చేస్తానని ఆయన అన్నారు. శాఖాపరంగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేవిధంగా రాష్ట్ర సంఘంతో మాట్లాడి ముందుకు వెళ్తామన్నారు. ఈసందర్భంగా మా విజయానికి కారకులైన జోన్2 ఉద్యోగులకు సంఘ నాయకులకు పేరు పేరున ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 కు నూతనంగా ఎన్నికైన జోనల్ కార్యదర్శి కెవివి నాగ మురళి, కోశాధికారి కె రామచంద్రరాజు, ఏపి ఎన్‌జీజీవో అసోసియేషన్ నాయకులు రంగరావు, రంజిత్ కుమార్ నాయుడు, భారతి ప్రసాద్, శాంతిశ్రీ, రవాణాశాఖ ఉద్యోగులు ఉన్నారు.

# చలివేంద్రం ను ఆరంభించిన సర్పంచ్ అరుణదేవి

**ఆలూరు (రూరల్ )మార్చి 27 సూర్య న్యూస్:** ఎండ వేడిమి తీవ్ర తరం కావడంతో ప్రజలు ,ప్రయాణికులు త్రాగు నీటికి ఇబ్బంది పడకుండా చలివేంద్రము ప్రారంభించినట్లు ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నగరూరు అరుణదేవి తెలిపారు. గురువారం స్థానిక చెక్పోస్ట్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రమును ఆమె ప్రారంభించి నీటిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు .



## వాడపల్లి వెంకన్న ఆలయానికి
# మొదలైన ఫ్లైఓవర్ పనులు

**వెంకటేశ్వర స్వామి దర్శనం మరింత సౌకర్యం కల్పించేందుకు చర్యలు**

**ఆత్రేయపురం మార్చి 27 సూర్య న్యూస్:** వాడపల్లి వెంకన్న ఆలయానికి ఫ్లైఓవర్ పనులు చేపట్టారు. గురువారం వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం ప్రదక్షణ ప్రారంభించు భక్తుల శ్రేయస్సు కొరకు నూతనంగా ఫ్లైఓవర్ పనులు చేప ట్టారు. శనివారం శనివారం పెరుగు తున్న భక్తులు వెంకటేశ్వర స్వామి దర్శనానికి గంటల సమయం పడుతుంది. ఇలా దర్శనానికి గంటల తరబడి భక్తులు వేచి ఉండడంతో, కొన్ని ఇబ్బందులు తలెత్తుతూ దర్శనం చేసుకున్న వారు సమస్యలు ఎదుర్కొం టున్నారు. సమస్యను పరిష్కరిం చడానికి వెంకటేశ్వర స్వామి దర్శనం మరింత సౌకర్యంగా భక్తులు చేసుకోవడానికి, ఆలయంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే భక్తుల భద్రత కొరకు తీసుకోవాల్సిన చర్యలు కొరకు, ఆల్ ఏ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్యచక్రధరతో కొత్తపేట డివిజన్ డిఎస్పి ఎస్ మురళీమోహన్, చర్చించి ఆలయ పరిసరాలు పరిశీలించారు. వారి వెంట ఆత్రేయపురం ఎస్ఐ ఉన్నారు.





## వచ్చే మే నెల 1వ తేదీ నాటికి కృష్ణా జిల్లాను మొట్టమొదటి...
# నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు సమన్వయంతో కృషి

## రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర

**కృష్ణా/బ్యూరో మచిలీపట్నం మార్చి 27 సూర్య న్యూస్:** కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 – నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి నాటు సారా వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరించడంలో సహాయం అందించడమే కాకుండా నాటు సారాను సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచి నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి వచ్చే మే నెల ఒకటో తేదీ నాటికి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.2016లో నవోదయం చేపట్టినప్పుడు ఎక్సైజ్ మంత్రిగా తాను 13 జిల్లాలకు గాను 11 జిల్లాలను నాటు సారా రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఎన్ఫోర్స్మెంట్ లేదని, రాష్ట్రం ఆదాయం లేక బాగా నష్టపోయిందన్నారు. ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. 2019 మొదట్లో తెలంగాణకు మనకు ఎక్సైజ్ ఆదాయంలో 4 వేల కోట్ల రూపాయల తేడా ఉండేదని, అదే 2024 లో చూస్తే 40 వేల కోట్ల రూపాయల తేడా ఉందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖలో అధికారులు సిబ్బందిచే నిర్మాణాత్మకంగా పనిచేయిస్తున్నామన్నారు. నాటు సారా తయారీలో మురికి కుంటల నీరు, పనికిరాని నల్ల బెల్లం, యూరియా ,చెత్త, మట్టి కలిపి ఉపయోగిస్తారని స్పష్టంగా ప్రజలకు వివరించాలని సూచించారు.నాటు సారా సారా కాచే వారిని గుర్తించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా, సిఎస్ఆర్ నిధుల ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి బడ్జెట్లో నవోదయం కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు గంజాయి నిర్మూలనకుపై కూడా చాలా సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు.మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డి అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో నాటుసారా కాచిన, అమ్మిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని ఎక్కడ ఎవరు కాస్తున్నారు, ఎవరు అమ్ముతున్నారు నిఘా ఉంచి ఏ బి సి కేటగిరీలోని వారిని గుర్తించి వారిపై తగిన విధంగాచర్యలుతీసుకోవాలన్నారు .అవసరమైతే పి.డి. చట్టాన్ని కూడా జాగ్రత్తగా బనాయించాలన్నారు. ఇందుకోసం సచివాలయం, అంగనవాడి, ఏఎన్ఎం తదితర సిబ్బందిసేవలనుకూడా వినియోగించుకోవాలన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ నాటు సారా నిర్మూలనకు పోలీస్ శాఖ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో 8 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఎక్కడ నాటు సారా కాచిన తెలుసుకునే విధంగా వినియోగంలోకి తెచ్చామన్నారు జిల్లాలో 200 కేసులు పట్టుకున్నామని అక్రమంగా తరలిస్తున్న మందు సీసాలను నాశనం చేసేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోరామని, అనుమతి రాగానే వాటిని నాశనం చేస్తామని మంత్రికి వివరించారు. అంతకు మునుపు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 14 గ్రామాల్లో సారా నాటు సారా కాశి అమ్ముతున్నట్లు గుర్తించామని వాటిని ఏబీసీ కేటగిరీలుగా విభజించామని ముఖ్యంగా మచిలీపట్నం పెడన, గూడూరు, బంటుమిల్లి, గన్నవరం మండలాల్లో సారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించామని, ఇప్పటివరకు 129 కేసులు బనాయించి 73 మందిని అరెస్టు చేశామని, నాటు సారా సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14405 ఫోన్ చేసి చెప్పాలని కోరుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అధికారులు తో కలసి ఎక్సైజ్ శాఖ రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం గుడివాడకు చెందిన కళాభారతి వీరయ్య ప్రశాంత్ , తేజ కళాజాత బృందం నాటు సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించింది. తదనంతరం మంత్రివర్యులు నాటు సారా వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ గంగాధర్ రావు, సహాయ సూపరింటెండెంట్ భార్గవ్, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డిఓలు స్వాతి, హేలాషరూన్ డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్ డిఎస్పి సిహెచ్ రాజా పలువురు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

